# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :333 (కాంప్లిమెంటరీ కాపీ) గురువారం08 ఆగస్టు2024 పేజీలు : 12 Digital Edition


### అన్ని పరిశ్రమలకు అనుకూల వాతావరణం

## వివింట్ ఫార్మా రూ. 400 కోట్ల పెట్టుబడి

**ప్రజా గొంతుక డెస్క్**



తెలంగాణలో పెట్టుబడులకు పేరొందిన కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది.హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వివింట్ ఫార్మా కంపెనీ ముందుకొచ్చింది. రూ.400 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే ఈ కంపెనీ దాదాపు వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని ప్రతినిధి బృందం వివింట్ కంపెనీ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల అనంతరం పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీ ఆర్ అండ్ డీ కేంద్రం ఉంది. సుమారు రూ. 70 కోట్లతో నెలకొల్పిన ఈ సదుపాయాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించేందుకు కంపెనీ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా హైదరాబాద్ లో తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది. జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా ముందుకు రావటంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు.

తెలంగాణలో అన్ని పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని, జీనోమ్ వ్యాలీ ఔషద కంపెనీలను తప్పకుండా ఆకర్షిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన భారత అంధుల క్రికెట్ టీం



జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా, లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్ప బలం మనలో ఉండటం ప్రధానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న సిఎం న్యూయార్క్ నగరం లో భారత అంధుల క్రికెట్ జట్టు క్రీడాకారులను నిన్న సాయంత్రంకలుసుకున్నారు.వారిని కలుసుకున్న సంద ర్భం తనకు లభించిన ఒక అమూల్యమైన అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. వారితో ఆప్యాయంగా కొద్దిసేపు ముచ్చటించారు. జీవితంలో ఎలాంటి సవాళ్ల యినా ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని వారి నుంచి నేర్చు కోగలమన్నారు. వారిలోని స్ఫూర్తిని అభినందిస్తూ వారికి ముఖ్యమంత్రి శుభా కాంక్షలు తెలియజేశారు...

## ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో ముఖ్యమంత్రి బృందం భేటీ

-తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యంపై సంప్రదింపులు

-స్కిల్ డెవెలప్?మెంట్?, నెట్ జీరో, ఫ్యూచర్ సిటీ, సిటిజన్ హెల్త్ ప్రాజెక్టులపై ఆసక్తి



**ప్రజాగొంతుక డెస్క్**

తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు ప్రపంచ బ్యాంక్ సంసిద్ధతను వ్యక్తం చేసింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై దాదాపు గంటసేపు చర్చలు జరిపారు. రాష్ట్రంలో చేపట్టే వివిధ ప్రాజెక్టులకు కలిసికట్టుగా రోడ్ మ్యాప్ను రూపొందించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ప్రధానంగా స్కిల్ డెవెలప్?మెంట్?, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, నెట్ జీరో సిటీ, ఆరోగ్య సంరక్షణ, డయాగ్నస్టిక్స్, హెల్త్ ప్రొఫైల్ రంగాల్లో భాగస్వామ్యానికి అవసరమైన సంప్రదింపులు జరిగాయి.ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ఉన్నతాధికారులు శేషాద్రి, విష్ణు వర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల జీవన ప్రమాణాలు, పర్యావరణం, జీవనోపాధి, నైపుణ్యాల వృద్ధి, ఉద్యోగాలు, ఆర్థిక సుస్థిరత తో పాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల తమ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమాలన్నీఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తాము చేపట్టబోయే ప్రాజెక్టులన్నీ యుద్ధప్రాతిపదికన అమలు చేసి తీరుతామని ప్రకటించారు. అన్నింటిలోనూ అత్యంత పారదర్శకతను పాటిస్తామని స్పష్టం చేశారు. ప్రాంతాల వారీగా చేపట్టే ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలు, వాటి అమలును వేగవంతం చేసేందుకు వివిధ విభాగాలకు చెందిన నిపుణుల బృందం ఏర్పాటు చేయాలనే ఆలోచనలను ప్రపంచబ్యాంకు బృందంతో పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు హైదరాబాద్ అభివృద్ధికి ముఖ్యమంత్రి అనుసరిస్తున్న సమతుల్య దృక్పథం మంచి ఫలితాలను అందిస్తుందని ప్రపంచ బ్యాంకు బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. గతంలో భారత్ లో తమ భాగస్వామ్యంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు సానుకూల ఫలితాలు అందించాయని గుర్తు చేసింది. చర్చల సందర్భంగా నెట్ జీరో సిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చూపిన చొరవపై ప్రపంచ బ్యాంకు బృందం మరింత ఆసక్తిని ప్రదర్శించింది. ప్రజా పాలనతో పాటు రాష్ట్రంలో సమగ్ర సమతుల్య అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును చర్చల్లో పాలుపంచుకున్న ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరమేశ్వరన్ అయ్యర్ ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచ బ్యాంకు లాంటి అంతర్జాతీయ ద్రవ్యసంస్థలతో కలిసి పని చేయాలని నిశ్చయించటం ఇదే మొదటి సారి. తెలంగాణలో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, స్కిల్ యూనివర్శిటీ, సిటిజన్ హెల్త్‌కేర్, హైదరాబాద్ 4.0 ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కీలకమైన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి అనుసరిస్తున్న భవిష్యత్తు వ్యూహాలకు ప్రపంచ బ్యాంకు మద్దతు మరింత ఊతమివ్వనుంది.

## బిత్తిరి సత్తిపై కేసు నమోదు

**ప్రజా గొంతుక డెస్క్**

హైదరాబాద్ : బిత్తిరి సత్తిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భగవద్గీతను కించపర్చేల వీడియో చేసాడంటూ ఆయనపై వానరసేన ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు సత్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా బిల్లుగీత అంటూ బిత్తిరి సత్తి పేరడీగా ఒక షాట్ వీడియో చేశాడు. వీడియోలో భగవద్గీతను అనుకరిస్తూ.. తనదైన శైలిలో వ్యంగ్యంగా ఆ వీడియో చేశాడు. దీనికి సంబంధించిన నెట్టింట వైరల్?గా మారింది. ఈ వీడియోపై హిందూ సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఆ వీడియోను తొలగించి క్షమాపణలు చెప్పాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



**వయనాడ్ బాధితుల కోసం ప్రభాస్ రూ.2 కోట్లు, విరాళంప్రజా గొంతుక డెస్క్**

కేరళలోని వయనాడ్ విపత్తు బాధితుల పట్ల రెబల్ స్టార్‌ప్రభాస్ తన పెద్ద మనసు చాటుకున్నారు. వారికిఅండగా నిలిచేందుకు ఆ రాష్ట్ర సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.2 కోట్లు విరాళమిచ్చినట్లు ఆయన టీమ్ ప్రకటించింది. ఇప్పటికే అల్లు అర్జున్ రూ.25 లక్షలు, చిరంజీవి, రామ్చరణ్ కలిపి రూ. కోటి ఇచ్చారు. అటుసూర్య, విక్రమ్, మమ్ముట్టి, మోహన్లాల్, నయనతారవంటి స్టార్స్ కూడా కేరళకు అండగా నిలిచారు.




## ఏపీ క్యాబ్‌లను అడ్డుకోవద్దు.. టీ క్యాబ్ డ్రైవర్లకు పవన్ రిక్వెస్ట్

**ప్రజా గొంతుక డెస్క్**

హైదరాబాద్?లో నడుస్తోన్న క్యాబ్ డ్రైవర్లు మానవత్వం చూపాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఏపీ క్యాబ్ డ్రైవర్లు పవన్ కల్యాణ్?ను కలిశారు. హైదరాబాద్‌లో తాము క్యాబ్?లను తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు అడ్డుకుంటున్నారని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. ఏపీకి చెందిన 2 వేల మంది హైదరాబాద్‌లో క్యాబ్‌లు నడుపుకుంటున్నారని.. వారంతా రోడ్డున పడే అవకాశం ఉందని పవన్ అన్నారు.ఏపీ రాజధాని నిర్మాణం పూర్తి కాగానే వారంతా ఇక్కడే క్యాబ్‌లు నడిపించుకుంటారన్నారు. ప్రస్తుతం ఏపీ క్యాబ్‌లు నేషనల్ పర్మిట్లు కలిగి ఉన్నాయని.. తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు సహకరించాలని కోరారు. ఈ విషయాన్ని రేవంత్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని క్యాబ్ డ్రైవర్లకు పవన్ భరోసా ఇచ్చారు.



# వ్యవసాయం అంటే దండగ కాదు వ్యవసాయం అంటే పండుగ ఎమ్మెల్యే బాలు నాయక్

ప్రజా గొంతుక ఆగస్టు 7 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ నియోజక వర్గం డిండి మండలంలోని వీరబోయిన పల్లి గ్రామ సమీపంలో డిండి లిఫ్టు ఇరిగేషన్ టన్నుల డి ఎల్ ఐ భూమి పూజ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ డాక్టర్ వంశీకృష్ణ , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కలిసి డిండి లిఫ్టు ఇరిగేషన్ టన్నుల భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్య కార్మికులకు, రైతులకు ఉపయోజపడుతుంది. 9నెలలో ప్రాజెక్టు ను పూర్తి చేసి రైతులను సాగు నీరు అందించాలి అని కాంట్రాక్టర్ ను అదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ, ఫ్రీగా శాఖల అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, ఈ ఎక్స్ జెడ్పిటిసి దేవేందర్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ జాలె నర్సింహా రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచ్ లక్పతి నాయక్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

మర్రిగూడ మండల టీ బీ నోడల్ అధికారి ప్రేమ్ కుమార్



ప్రజా గొంతుక/మర్రిగూడ: ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని టీబీ నోడల్ అధికారి ప్రేమ్ కుమార్ అన్నారు. మర్రిగూడెం మండల టీబీ నోడల్ అధికారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో లెంకలపల్లి గ్రామంలో టీ బి క్యాంపును నిర్వహించడం జరిగింది. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే గాలి తుంపర్లలో వందలాది మైక్రో బ్యాక్టీరియా క్రిములను ఇతరులు స్వాసించినప్పుడు వారికి ఈ వ్యాధి సోకుతుంది అని ముఖ్యంగా ఊపిరితిత్తులు శరీరంలోని ఇతర భాగాలకు సోకుతుంది.రెండు వారాలకు పైబడి దగ్గు రక్తంతో కూడిన తేమడ,ఆకలి మందగించడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోవడం, జ్వరము, చెమటలు పట్టడం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, చాతి నొప్పి వంటి లక్షణాలు ఉంటాయి అని అన్నారు. ప్రాథమిక దశలో చికిత్స తీసుకోనట్లయితే ఈ వ్యాధి వల్ల మనిషి ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది అంతేకాకుండా సరైన జాగ్రత్తలు తీసుకోనట్లయితే ఈ వ్యాధి అనేక మందికి వ్యాపిస్తుంది గనుక ప్రాథమిక దశలో వైద్య పరీక్ష చేయించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఇచ్చే మందులు వినియోగించుకొని ఈ వ్యాధిని పారద్రోలి మన మండలాన్ని టీ బి రహిత మండలంగా చేయుటలో మీ వంతు సహకారాన్ని మాకు అందించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అనుమానిత లక్షణాలున్న వారి నుంచి తెమ్మడ శాంపిల్స్ సేకరించి ఆసుపత్రికి పంపడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపీనాథ్, ఎస్టిఎస్ సైదులు ఏఎన్ఎమ్స్ , జ్యోతి ,స్వర్ణలత, అంగన్వాడి టీచర్ అం డాలు, ఆశాలు పద్మ, సైదాబీ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛధనం.... పచ్చదనం కార్యక్రమాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్. లక్ష్మి



పెద్దపులి నాగారం గ్రామంలో సడన్ గా విజిట్ చేసిన స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి
ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 07 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి, సడన్ విజిట్ చేయడం జరిగింది, పల్లెలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దపులి నాగారం గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి సందర్శించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నీ డంపింగ్ యార్డ్, నీటి ట్యాంకులు, మురుగు కాలువలు, సీసీ రోడ్లు, ఇంకుడు గుంతలను పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆమె పర్యవేక్షించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి మాట్లాడుతూ..... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభావాలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. పరిసరాలు ఆపరిశుభ్రంగా ఉంటే ఈగలు దోమలు వ్యాపించి అంటూ వ్యాధులు సోకే అవకాశం వ్యాధులు సోకే అవకాశం ఉంటుందనిఅన్నారు. పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. ప్రజలందరూ తమ ఇంటితోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు.పెద్దపులి నాగారం గ్రామపంచాయతీ సెక్రటరీ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.... రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి, ప్రైమరీ స్కూల్, వంటలు ఏ విధంగా వండుతున్నారు అనే విషయంపై ఆరా తీశారు, అలాగే అంగన్వాడి సెంటర్ ని పరిశీలించడం జరిగింది,

# చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలి.

ఏజెన్సీ మండలాలపై ప్రభుత్వానికి చిన్నచూపు తగదని:న్యూడెమోక్రసీ నేత ముసలి సతీష్
ప్రజా గొంతుకు న్యూస్ ప్రతినిధి / చర్ల మండలం



చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో తాగడానికి మంచినీటి సౌకర్యం లేకపోవడంతో డాక్టర్స్ సిబ్బంది మరియు ఆసుపత్రికి వచ్చిన రోగులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో గొంతు తడిపేటందుకు నీరు లేకపోవడం అనేది ఇది చాలా దుర్మార్గమైన పరిస్థితి మండల అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. చర్ల మండలంలోని ఆదివాసి ప్రజలు ఇంటి దగ్గర నుంచే భోజనం తీసుకొని వస్తారు ఇక్కడ ఆసుపత్రికి వచ్చాక నీరు లేకపోవడంతో వారు వారి వెంట తెచ్చుకున్న భోజనాన్ని వెనక్కి తీసుకు వెళుతున్నారు. చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి 500 పైబడి పేషెంట్లు వస్తున్నారు తాగడానికి మంచినీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే మండల అధికారులు స్పందించి వాటర్ ప్యూర్ ఫైర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని అయన డిమాండ్ చేశారు. ప్రజలు హాస్పటల్ సిబ్బంది ఇబ్బంది పడుతున్న ఈ అధికారులు ఎందుకు నోరు మెదపటం లేదనీ వారి ప్రశ్నించారు. జ్వరంతో వచ్చి ఒళ్ళు తుడుచుకోవడానికి ఇక్కడ నీటి సౌకర్యం లేదు. తక్షణమే చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజా ఉద్యమాలు కొనసాగించాల్సి వస్తుంది అని అయన అన్నారు స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటుతున్న ఎక్కడేసిన గొంగడు అక్కడే ఉన్నట్టు చర్ల మండలం లో ఉన్న సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజలు మలేరియా,టైఫాయిడ్ డెంగ్యూ ఒళ?

# అధిక వర్షాల మూలన ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో పలు గ్రామపంచాయతీలలోని వరద ముంపు ప్రాంతాలను, బ్రిడ్జిలను, రోడ్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధిక వర్షాల మూలన ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా బిడ్జిల్లా వద్ద నీటి ప్రవాహం పెరుగుతున్నందున మట్టి కోతకు గురవుతుందని ప్రజలు ఎవరు అటువైపు వెళ్ళకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమం విజయవంతం చేద్దాం




ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

బీజేపీ జనగామ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరధ్,బీజేవైఎం జిల్లా ప్రభారీ శివరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు ఆగష్టు 11 నుండి 14 వరకు తిరంగ యాత్ర నిర్వహించాలని,దానికి యువమోర్చ నాయకత్వం ప్రధాన పాత్ర పోషించి కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతి ఐక్యత, సమగ్రత పట్ల నిబద్ధతతో దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమల ద్వారా హర్ ఘర్ తిరంగ – తిరంగ యాత్రను ఉత్సహంగా జరుపుకుంటున్నారని తెలుపుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై ఆత్మ గౌరవంతో త్రివర్ణ పతకాన్ని ఎగరావేయాలని అన్నారు. విద్యార్థులు,యువతీ యువకులు,ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై,కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేస్తూ,సెల్ఫీలు తీసుకొని వాటిని గర్వంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలన్నారు. తిరంగ యాత్రలో అమరవీరుల స్మారక చిహ్నాలు,విగ్రహాల పరిసరాలను శుభ్ర పరిచి,పుష్పగుచ్చాలు ఉంచి పుష్పాంజలి ఘటించడం,యువతతో సెమినార్ కార్యక్రమాలు,జాతీయ పతాకలతో ర్యాలీలను రాష్ట్ర,జిల్లా,మండల స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని వాటిని నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.

# యువత ఉపాధిరంగంలో రాణించాలి

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామంలో ఇప్పలి రామకృష్ణ వశిష్ట కమ్యూనికేషన్ ఇంటర్నెట్ షాపు పూజా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ప్రభుత్వ ఉద్యోగం రాలేదని బాధపడకుండ ఉపాధి రంగంలో రానించాలని అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శులు పాశం నర్సింహారెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,ఎఫ్ సి ఎస్ అధ్యక్షులు చిగుర్లపల్లి ఆంజనేయులు, కొత్త కమ్మరి రాములు,సినిమాల వెంకటేష్ ఆర్మీ, నూరుద్దీన్, హైమద్, మడుగు నరసింహులు, చిగుర్లపల్లి చంద్రయ్య తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే కల్పించాలని న్యాయవాదుల విధుల బహిష్కరణ.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



న్యాయవాద దంపతులపై పోలీసుల దాడికి నిరసనగా తెలంగాణ అడ్వకేట్ జేఏసీ పిలుపు మేరకు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు మాట్లాడుతూ, ఓ కేసు విషయంలో జనగామ బార్ అసోసియేషన్ సభ్యులు గద్దల అమృతరావ్, ఆయన సతీమణి గద్దల కవిత లు జనగామ పోలీస్ స్టేషన్ వెళ్తే అక్కడి పోలీసులు న్యాయవాద దంపతులపై అమానుష పదజాలంతో తిట్టి వారిపై దాడి చేయడం, అలాగే కోర్టు ఆర్డర్లను అమలు చేయడంలో సిరిసిల్ల పోలీస్ ప్రదర్శించిన అలసత్వానికి, నిర్లక్ష్యానికి నిరసనగా న్యాయవాదులు విధులను బహిష్కరించినట్లు తెలిపారు. న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ , పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితిష్ పటేల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అశ్వాపురం మండలం మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాతక్క.గొల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని నిరుఉపయోగంగా ఉన్నటువంటి నీటిపారుదల శాఖకు చెందిన 18 బిల్డింగులను నిరుపేదలైన గొల్లగూడెం గ్రామానికి చెందిన దళితులకు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎలుకలగూడెంలో పూర్తయిన డబుల్ బెడ్రూం ఇల్లులను అక్కడ నిరుపేదలైన అర్హులైన గిరిజనులకు అవి మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మరియు మండలంలోని పూర్తిగా గిరిజన గ్రామాలైనటువంటి గొందుగూడెం ఎలకలగూడెం కొత్తూరు మనబోతులు గూడెం తుమ్మలచెరువు వెంకటాపురం గిరిజన గ్రామాలకు గొందుగూడెం ఇసుక ఇసుక వాగు పై వంతెన పూర్తి కాకపోవడంతో గిరిజనలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆ ఇసుక వాగు వంతెనను త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు మండలంలోని అన్ని గ్రామాలలోని రేషన్ దుకాణాల వద్ద వేలిముద్ర పడని వాళ్లకు రేషన్ బియ్యం ఇవ్వట్లేదని వారికి రేషన్ బియ్యం అందించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# పదవ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా

ప్రజా గొంతుక ఆగస్టు 7 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 10 వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణం పాత రామాలయం వీధికి చెందిన చేనేత కార్మికురాలు పున్న వసంతను శాలువతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 2014 లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి గత పది సంవత్సరాలుగా జాతీయస్థాయిలో చేనేత దినోత్సవం జరపడమే కాకుండా చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని అన్నారు. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేనేత మరియు ఖాది వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించడం ఖాదీని, చేనేత వస్త్రాలను ధరించాలని చెప్పడం ద్వారా దేశ ప్రజలలో ఖాదీ మరియు చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, తద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల్ల వెంకటేష్, నా రోజు పద్మ, రెడ్డి శంకర్, నారాయణ దాసుచండీశ్వర్ జల్దా భాస్కర్,పులిజాల ఆదిత్య, జెల్లా గీతా రాణి, ఇడం రవికుమార్, గంజి హరికుమార్, అప్పం అజయ్, పున్న వెంకటేశ్వర్లు,వనం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు...

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు.మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామ నిరుపేద యాదవ కుటుంబానికి చెందిన పుట్టపాక లక్మికి రూ.2 లక్షల యాభై వేల రూపాయల ఎల్వోసి అందించారు.లక్మి(భర్త,గణేష్) చిన్న వయసులో బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా,వైద్యానికి పెద్దమొత్తములో డబ్బులు అవసరం పడగా,నిరుపేద కుటుంబం కావడంతో,స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రెండు లక్షల యాబై వేల రూపాయల(2,50,000) ఎల్వోసి మంజూరు చేయించారు.అట్టి మంజూరు పత్రాన్ని భాదిత కుటుంబసభ్యులకు నాగపురికిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సి.ఎం.ఆర్.ఎఫ్. మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నాగపురి కిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిర్ర సత్యనారాయణ రెడ్డి,మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్లు చంద్రం, మరియు హన్మంత రెడ్డి,నరేందర్ యాదవ్,మండల ఉపాధ్యక్షులు బన్సీలాల్ నాయక్,గుజ్జుల మధు,గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,కొమురయ్య,శ్రవణ్,శేఖర్, భాస్కర్,రాజ్ కుమార్,గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్,తిరుపతి,రాజు,సిద్దులు, శ్రీనివాస్,నాగరాజు,సంపత్, కర్ణాకర్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ పట్టణంలో.......

పట్టణంలోని గుండ్లగడ్డ ప్రాంతానికి నిరుపేద మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన మహమ్మద్ రాహూఫ్ కు వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా,ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి రూ.58,500/- మంజూరు చేయించడం జరిగింది.ఇట్టి మంజూరైన చెక్కును బాధితుడికి నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ %జవీ=ఖీ% చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి అలాగే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేముల సత్యనారాయణ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎర్రమల్ల సుధాకర్,చిలువేరు అభిగౌడ్,బాల్నే నరేష్ గౌడ్,పర్శరాములు,గుజ్జుల మధు,ఉదయ్,రాజు లు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న సీఐ కరుణాకర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

పోలీస్ ప్రధాన కార్యాలయం, హైదరాబాదు నందు రాష్ట్ర డిజిపి డా.జితేందర్ ఐపిఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట సిఐ కరుణాకర్. మర్డర్ కేసులో అన్ని కోణాలలో విచారణ చేపట్టి నిందితులకు శిక్ష పడేవిధంగా కృషిచేసి ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు పొందిన సీఐ కరుణాకర్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. చుంచుపల్లి సిఐగా పని చేసే సమయంలో చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద ఒక మహిళ హత్యగావింపబడిన కేసులో నేరస్తుల వద్ద లభించిన కేవలం ఒక దిష్టిబొమ్మ ఆధారంగా కేసును చేదించి నిందితులకు యావజ్జీవ కారగార శిక్ష పడే విధంగా కృషి చేసినందుకు గాను సీఐ కరుణాకర్ డిజిపి చేతుల మీదుగా అశ్వరావుపేట సిఐ కరుణాకర్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

## తీగల బంజర వద్ద వాగుపై పగిడేరు బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి






సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో రాస్తారోఖో.
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఎడతెరిపిలేని కురుస్తున్న వర్షాలకు ప్రయాణికులకు అసౌకర్యంగా ఉన్న తీగల బంజర వద్ద పగిడేరు బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. తీగల బంజర వాగు వద్ద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తీగల బంజర మల్లుపల్లి తుమ్మలపల్లి అన్నవరం మధ్య వాగు వర్షాలకు పొంగి పొర్లుతు ఖమ్మం నుండి భద్రాచలం కొత్తగూడెం వరకు ప్రయాణించే వారికి అసౌకర్యంగా మారిందని విద్యార్థులు రైతులు ఉద్యోగులు ఇతర వర్గాలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి కొనిజర్ల మండలంలో ప్రజలు బ్రిడ్జిలను నిర్మించాలని కోరుతున్నప్పటికీ పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. వాగులు రావడం వలన ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని రాత్రి వేళల్లో మరింత ఇబ్బందికరంగా ఉన్నాయని ఆయన అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలో నేషనల్ స్థాయిలో కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి నిర్మిస్తున్నారు తప్ప ప్రజలకు సౌకర్య వంతంగా ఉన్న బ్రిడ్జిలు మాత్రం నిర్మించడం లేదని ఆయన అన్నారు. ఆగస్టు 15వ తేదీన వైరా వస్తున్న ముఖ్యమంత్రి ఆలోచించి ఈ బ్రిడ్జిల నిర్మాణం కోసం తగు చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే కూడా బిడ్జిల నిర్మాణానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సి వై పుల్లయ్య పార్టీ వైరా డివిజన కార్యదర్శి కే అర్జున్ రావు డివిజన్ నాయకులు పాశం అప్పారావు సునావత్ శ్రీను మండల కార్యదర్శి తడకమళ్ల సీతారాములు గొడ్డేటి అశోక్ యల్లారావు హితైష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లా

ప్రజా గొంతుక ప్రతినిధి/నర్మెట్ట/తరిగొప్పుల:



నర్మెట్ట,తరిగొప్పుల మండలాలకు సంబంధించిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బాధితులకు పంపిణీ చేశారు.నర్మెట్ట మండలానికి సంబంధించిన (35) మంది లబ్ధిదారులకు, రూ 8,15,500/- విలువ గల %జవీ=ఖీ% చెక్కులు మరియు తరిగొప్పుల మండలమునకు సంబంధించిన (13) మంది లబ్ధిదారులకు, రూ. 4,47,500/- విలువ గల %జవీ=ఖీ% చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల నిధులు వెంటనే రిలీజ్ చేయాలి

మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్
వరంగల్, ఆగస్టు 07 (ప్రజా గొంతుక):



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చకపోవడం పైన నిరసిస్తూ..అంబేద్కర్ అభయహస్తం, స్వయం ఉపాధి రుణాలు, వసతి గృహాల పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని, ఎస్సీ డిక్లరేషన్ హామీలపై నిరసనగా, నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, ఎమ్మార్వో కార్యాలయం వద్ద బిజెపి ఎస్సీ మోర్చా తలపెట్టిన నిరసన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పాల్గొని ఎమ్మార్వో కు మెమరండం అందజేశారు. అనంతరం ఎస్సీ మోర్చా కార్యకర్తలతో మాట్లాడుతూ.. వారి భవిష్యత్తు కార్యాచణపై మరియు కార్యకర్తల బాధ్యతలపై, పార్టీ అభివృద్ధి పట్ల నాయకుల కృషిని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ప్రధాన కార్యదర్శి మొగులయ్య, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ముని కుమార్, రాష్ట్ర కార్యదర్శి మాసా శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు కురెళ్ల శ్రీనివాస్, ఎస్సీ టౌన్ అధ్యక్షుడు పొలిమేర రామ్ కుమార్, నరసింహ, కొరబోయిన లింగస్వామి, వెంకన్న, రంజిత్ కుమార్, విజయ్, ఎదుల పవన్, అకుల వెంకన్న, ఎస్సీ ప్రధాన కార్యదర్శి మేడి గణేష్, పాల రవివర్మ మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి:



ప్రజా గొంతుక న్యూస్ /జమ్మికుంట టౌన్

కమలాపూర్ మండలం గుండేడు శివారుల బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన మృతుడు శ్రీనివాస్ గుండేడుకు బైక్ పై వెళుతుండగా ఈ క్రమంలో వెనుక నుంచి వస్తున్న బస్సు హారన్ కొట్టడంతో శ్రీనివాస్ ఉలిక్కిపడ్డాడు. దీంతో బైక్ అదుపుతప్పి కిందపడటంతో శ్రీనివాస్ తలకు గాయమై మృతి చెందాడు. మృతుడు ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ (35) గా గుర్తించారు. మృతునికి భార్య ఒక పాప ఉందని తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

## ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చేయండి

నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య యాదాద్రి భువనగిరి ఆగస్టు 7 ప్రజా గొంతుక. ప్రతినిధి



ఈనెల 10 శనివారం నాడు మేడ్చల్ జిల్లాలో జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య అన్నారు బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేయాలని గత ఆరు సంవత్సరాల నుండి ఉద్యమకారుల ఫోరం శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా వివిధ కార్యక్రమాలు చేస్తూ వస్తున్నామన్నారు ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తులను అమలు చేసినట్లయితే ప్రభుత్వానికి ఉద్యమకాల ఫోరం అండగా ఉంటుందన్నారు ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు సురుపంగా గణేష్. జిల్లా ఉపాధ్యక్షులు మల్లం వెంకన్న శ్రీనివాసచారి మంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## వివాహా నిశ్చితార్థ మహెూత్సవంలో పాల్గొన్న,నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// మిర్యాలగూడ//

నల్లగొండ జిల్లా:మిర్యాలగూడ పట్టణం.టి ఎన్ ఆర్ పంక్షన్ హాల్ నందిపాడ్ నందు.తెట్టే కుంట గ్రామ వాస్తవ్యులు.సీనియర్ పాత్రికేయులు గజ్జెల జనార్ధన్ రెడ్డి కుమారుడి వివాహ నిశ్చితార్థ మహెూత్సవంలో పాల్గొని,ఆశీర్వదించిన. నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సికోటిరెడ్డి ఎమ్మెల్సీతో పాటు.హాలీయా మాజీ మార్కెట్ చైర్మెన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి,గుర్రంపోడు మండల మాజీ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో రేషన్ షాపు మంజూరుకు సానుకూలంగా స్పందించిన తాసిల్దార్

సిపిఐ( ఎం) మండల కార్యదర్శి ఎస్ నవీన్రెడ్డి ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఖమ్మం జిల్లా రఘునాథపాలెంమండలం ఎన్ వి బంజారా గ్రామానికి గతప్రభుత్వం గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసినది గ్రామపంచాయతీగా ఏర్పడి చాలా ఏళ్లు గడిచినాయి నేటికీ ఆ గ్రామస్తులు మూడు కిలోమీటర్లునడుచుకుంటూ వెళ్లి పంగిడి గ్రామంలో రేషన్ తెచ్చుకోవాల్సి వస్తుంది అని ఈ ఎన్ వి బంజారాగ్రామం రఘునాథపాలెం మండలానికి మారుమూల గ్రామం ఈ గ్రామానికి కనీసం బస్సు సౌకర్యం కూడా లేదు వృద్ధులు వికలాంగులు వెళ్లి రేషన్తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు అని తాసిల్దార్ గారికి విన్నవించగా తాసిల్దార్ గారువెంటనే సానుకూలంగా స్పందించి (డి సి ఎస్ ఓ)గారికి సిఫారస్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలోసిపిఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, సిపిఐ (ఎం) మండల కమిటీసభ్యులు కూచిపూడి నరేష్, కో ఆప్షన్ ఎంపీటీసీ షేక్ఇమామ్ గోగులోతు కుమార్ సిపిఐ (ఎం) మండలనాయకులు బానోతు నాగేశ్వరావు భూక్య నవీన్ నాయక్ వీరన్న చందు పాల్గొన్నారు

## వర్ధన్నపేట 5వ వార్డులో బీటీ రోడ్డుకు "శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే"

గ్రామాలలో తండాలలో శిలాఫలకాలకే అంకితమైన గత బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు
వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు



వరంగల్, ఆగస్టు 07 (ప్రజా గొంతుక):వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో దుబ్బ తండ దుర్గమ్మ గుడి నుంచి గుబ్బె తండా, దుబ్బతండ మీదిగా సుమారు 3కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట శాసనసభ్యుడు, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ ఎమ్మెల్యే రోడ్డును నిర్లక్ష్యం వహించి శిలాఫలకాలకి అంకితం చేసినా కానీ నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో తాండా వాసులకు రోడ్డు నిర్మించి వారి ముఖాలలో చిరునవ్వు ను చూస్తున్నామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. అనంతరం వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని వాటర్ ట్యాంకర్ల కోసం మున్సిపల్ చైర్మన్ మరియు అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని చర్చించటం జరిగింది. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారిచే ఉచిత వృత్తి నైపుణ్యత శిక్షణ

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ఘన్పూర్



భవన నిర్మాణ రంగ కార్మికులకు ఉచితవృత్తి నైపుణ్యత శిక్షణ తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారిచే నిర్మాణ రంగంలో పని చేయుచున్న 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల యువకులకు 15రోజుల ఉచితంగా వృత్తిపరమైన శిక్షణ స్టేషన్ ఘనపూర్ రైతు వేదిక,ఎమ్మార్వో ఆఫీసు,వెనుక శిక్షణ ఇస్తున్నారు . ఈ శిక్షణ కోర్సులలో తాపీ మేస్త్రి లకు నైపుణ్యత శిక్షణ ఇవ్వబడును. ఈ శిక్షణ లో ఉచితంగా బుక్కు, పెన్ను, భోజన, సదుపాయం,టీ షర్టు, హెల్మెట్ ఉచితంగా ఇవ్వబడును. ఈ శిక్షణలో స్టైఫండ్ పదిహేను రోజులకు 4500 రూపాయలు ఇవ్వబడును. శిక్షణ తర్వాత గవర్నమెంట్ సర్టిఫికెట్ ఇవ్వబడును ఈ శిక్షణ ఆసక్తి కలవారు ఆధార్ కార్డు జిరాక్స్ లేబర్ కార్డు జిరాక్స్ బ్యాంక్ అకౌంట్ రేషన్ కార్డు జిరాక్స్ మూడు ఫోటోలతో సంప్రదించగలరు అని ఇన్స్ట్రక్టర్ టీ.వేణుగోపాల్ తెలిపారు. ఫోన్ చేయవలసిన నెంబర్: 7013001819,9949684763

# సి యం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర పట్టణానికి చెందిన 2,93,500రూపాయల విలువ గలిగిన 7 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మధిర పట్టణంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలివేరు బుచ్చిరామయ్య మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు బొమ్మ కంటి హరిబాబు నిడమనూరు వంశీకృష్ణ పట్టణ కాంగ్రెస్ నాయకులు మాగం ప్రసాద్ కోట నాగరాజు, గౌసుద్దీన్ పగిడిపల్లి డేవిడ్ మైలవరపు చక్రి గుండె మెడ బాలాజీ, అక్కినపల్లి నాగేశ్వరరావు మహిళా కాంగ్రెస్ నాయకురాలు బాహటం వనజ దూదేకుల జానీ మరియు పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రఘునాధపాలెం మండల కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

కాంగ్రెస్ యువజన నాయకుడు మంగీలాల్ చౌహాన్



రఘునాధపాలెం మండల తాసిల్దార్ కార్యాలయంలో నుంచి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ఇట్టి కార్యక్రమానికి తాసిల్దార్ మరియు వివిధ శాఖల అధికారులు హాజరవుతారు కావున మండల ప్రజలు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను దరఖాస్తు రూపంలో ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని రఘునాధపాలెం మండల ప్రజలకు సూచించినారు ఆయా శాఖల ద్వారా వచ్చిన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చోహన్ తెలియజేసినారు.

# ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చేయండి

/తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ఈనెల 10 శనివారం నాడు మేడ్చల్ జిల్లాలో జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు గట్టు సుధాకర్ అన్నారు బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేయాలని గత ఆరు సంవత్సరాల నుండి ఉద్యమకారుల ఫోరం శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా వివిధ కార్యక్రమాలు చేస్తూ వస్తున్నామన్నారు ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తులను అమలు చేయాలనీ కోరారు. ప్రభుత్వాము ఉద్యమకారులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన హామీలను అమలు చేయాలని కోరారు.ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని కోరారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికైన గద్వాలచేనేతకార్మికుడుభవాండ్ల వెంకటేష్.

కాంగ్రెస్ పార్టీనాయకుడు మేడం రామకృష్ణ.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



తెలంగాణరాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ నందు జరిగిన జాతీయ చేనేతదినోత్సవంకార్యక్రమం సందర్భంగా కొండా లక్ష్మణ్,బాపూజీఅవార్డుకు ఎంపికైన గద్వాల చేనేత కార్మికుడు భావాండ్ల వెంకటేష్ కుతెలంగాణ రాష్ట్ర చేనేత జౌళిశాఖమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డునుఇచ్చిసత్కరించడంజరిగిందనీ,గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకు డు మేడం రామకృష్ణ మీడియాకుతెలియజేశారు. చేనేతజోలిరంగంలోఎంతో కళా నైపుణ్యంతో నేసినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలుమునుముందు పరిశ్రమ అభివృద్ధికి మీ అనుభవాలను తోటి కార్మికులతో పంచుకొని పరిశ్రమ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరడం జరిగిందనీమేడం రామకృష్ణతెలియజేశారుఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖకమిషనర్,శైలజ రామయ్య టిపిసిసి చేనేత విభాగఅధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుర పాఠశాలకు ఆంప్లి ఫైర్ బహూకరణ.




ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 07/08

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో దేవులపల్లి సాంబశివరావు రిటైర్డ్ టీచర్ శతజయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు అంప్లి ఫైర్ స్పీకర్ మైక్ సెట్ బహుకరించారు ఇవి పాఠశాల అసెంబ్లీ సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడనున్నాయి వీటివిలువ15 వేల రూపాయలు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ అనురాధ సాంబశివరావు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# కనకదుర్గ గుడి స్థలాన్ని పరిశీలిలన

ఆర్డీవో నారాయణ
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 07/08



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో 2022లో వంగర సాంబయ్య కనకదుర్గ గుడి విషయంపై లోకాయుక్తలో కేసు పెట్టగా గుడి స్థలాన్ని ఆర్డీవో నారాయణ పరిశీలనకై కేసు పెట్టిన వ్యక్తి మరియు అధికారులు స్థలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కనకదుర్గమ్మ గుడి స్థలాన్ని పరిశీలించడం జరిగింది గుడికి వెళ్లే దారి మరియు బాటను గూర్చి వెంటనే పనులు ప్రారంభించారని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు పురాతనమైన గుడి అయినందున త్వరలో గ్రామస్తులు గుడి నిర్మాణం చేపట్టుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుభాషిని, ఆర్ఐ శరత్ కుమార్ ,సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు

# గంజాయి పట్టివేత

ముగ్గురు వ్యక్తులు అరెస్...
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు




మధిర విలేఖర్ల సమావేశంలో వెల్లడించిన సీఐ మధు.మధిర సర్కిల్ పరిధిలోని ఎర్రుపాలెం మండలం రేమడిచర్ల వద్ద ఎర్రుపాలెం ఎస్సై వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఒక ద్విచక్ర వాహనంపై వస్తున్న ముగ్గురు వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద 780 గ్రాముల గంజాయి దొరికినట్లు సీఐ మధు విలేకరులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరు లో మధు అనే వ్యక్తి వద్ద నుండి గంజాయి కొని మధిరలో అమ్మేందుకు తమ్మిశెట్టి ఏసోబు రామిశెట్టి యుగంధర్ భూక్య అనూష్ అనే వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్ రెండు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మధిర సర్కిల్ పరిధిలో గంజాయి అమ్మితే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. యువత ఎక్కువ గంజాయి వైపు మొగ్గు చూపుతున్న తరుణంలో వారిపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలన్నారు. గన్ సాయి టెస్టింగ్ మిషన్లు కూడా వచ్చాయని త్వరలో వీటిని ప్రారంభించడం జరుగుతుందన్నారు. గంజాయిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ కు రివార్డు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

# జ్ఞాపికను అందజేసిన సదాశయ ఫౌండేషన్ సభ్యులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

నేత్రదాత కీ.శే.అప్పని చంద్రయ్య సంస్మరణ సభను ఓదెల లోని వారి స్వగృహంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించడం జరిగింది.అలాగే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య రాయమల్లమ్మ, కుమారుడు కోడలు స్వామి -రాజమణి, కుమారుడు సందీప్ కు జ్ఞాపికను అందజేయడం జరిగింది.సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు క్యాతం మల్లేశం.బైరి వినోద్,మేరుగు సారంగం, జీడి.నవీన్ అప్పని.తిరుపతి రామినేని కొమరయ్య అభినందనలు తెలిపారు మరియు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు, పృథ్వీరాజ్,నరహరి,లగిశెట్టి చంద్రమౌళి,అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



# పట్టుదలతో శ్రమించి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గట్టు సౌమ్య

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం లోని గుంపుల ప్రభుత్వ పాఠశాలలో 2012వ సంవత్సరంలో10వ తరగతి విద్యను అభ్యసించిన గట్టు సౌమ్య తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షలో నెగ్గి ప్రభుత్వ ఉద్యోగం సాధించింది.గుంపుల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కీ. శే. గట్టు రాములు, సునీత దంపతుల రెండో కుమార్తె సౌమ్య, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతిలో అత్యధిక జిపిఏ సాధించి బాసరలోని ట్రిపుల్ ఐటీ లో సీటు పొంది బీటెక్ పూర్తి చేసింది.అనంతరం జేఎన్టీయూలో ఎంటెక్ సైతం పూర్తి చేసి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి పంచాయితీ రాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగాన్ని సాధించింది.మారుమూల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన నిరుపేద కుటుంబానికి చెందిన బాలిక ఇంజనీరుగా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.తమ పాఠశాల పూర్వ విద్యార్థిని గట్టు సౌమ్య పట్టుదలతో శ్రమించి కఠినమైన పోటీ పరీక్షల్లో నెగ్గి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల గుంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సారంగపాణి మరియు ఉపాధ్యాయ బృందం ఆమె కు అభినందనలు తెలియజేశారు.

# నిశ్చితార్థం శుభకార్యంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దంపతులు


ప్రజా గొంతుక న్యూస్/చౌటుఅప్పల్



చౌటుప్పల పట్టణ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ కుమార్తె నిశ్చితార్థ శుభకార్యం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు. వీరితో పాటు లిగౌరవ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య వ్యక్తిగత సహాయకులు సతీష్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, మరియు జిల్లా ప్రముఖులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట పాత మున్సిపల్ ఆఫీసులో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ వైస్ చైర్మన్ స్వప్న కోటి ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల లో మున్సిపల్ పరిధిలోని మొత్తం 93 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మున్సిపల్ కౌన్సిలర్లు. పొనగంటి మల్లయ్య బొంగుని వీరన్న.మారేపల్లి బిక్షపతి.మేడిపల్లి రవీందర్.ఎలగందుల స్వరూప శ్రీహరి.పిట్టల శ్వేత%ొా%పొనగంటి శ్రీలత.పొనగంటి రాము.రావికంటి రాజు.కూతడి రాజయ్య. గాజుల భాస్కర్. సాయిని రమ. దయ్యలశ్రీనివాస్. గుల్లి పూలమ్మ.బిట్ల కళావతి. దిడ్డి రాము. కల్వలదీప్తి.భోగం సుగుణ. మద్ది లావణ్య.బచ్చు మాదవి.ఆర్ ఐ శంకరయ్య రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# బహుళ జాతి విత్తన కంపెనీల దోపిడీని అరికట్టాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:




ఆరుగాలం కష్టించి విత్తనాలను ఉత్పత్తి చేసే రైతులను అన్ని విధాల దోపిడీ చేస్తున్న బహుళ జాతి విత్తన కంపెనీల దోపిడీని అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో విత్తనోత్పత్తి రైతుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై సాగర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన ఉత్పత్తి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,ఎలాంటి రక్షణ చట్టం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలకు విత్తనాలను అందిస్తున్న రాష్ట్రం మనదేనన్నారు. ఇక్కడి వాతావరణం సమ శీతోష్ణస్థితి కారణంగా విత్తనాలను గత రెండు దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్నారన్నారు. విత్తన రైతులకు పటిష్ట చట్టం లేకపోవడం వలన విత్తన కంపెనీల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. 1966 లో చేసిన చట్టమే నేటికీ అమలు అవుతుందని, ఆనాడు విదేశాల నుండి దిగుమతి కోసం చేసిన చట్టమని ఇప్పుడు మనం ఎగుమతి చేసే స్థాయికి వచ్చామని పటిష్ట రైతు రక్షణ చట్టం అవసరం అన్నారు. రాష్ట్రంలో పత్తి విత్తనాలు వరి విత్తనాలు పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసే రైతులు ఉన్నారన్నారు.పంట నష్టపోయిన రైతులకు కంపెనీలే నష్టపరిహారం చెల్లించాలన్నారు. జర్మనేషన్ టెస్టు రైతుల ముందే చేయాలని డిమాండ్ చేశారు. లాభాలన్నీ కంపెనీలకు వెళితే నష్టాలు రైతులు అనుభవిస్తున్నారని తద్వారా విత్తనోత్పత్తి రైతులు ఆత్మహత్యలు కూడా ఈ కాలంలో బాగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న విత్తన కంపెనీలు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఉత్పత్తి ఒప్పందం కంపెనీ రైతులతో చేసుకున్నప్పుడు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ద్వారా డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ప్రమోటర్లను నియమించుకొని వారిద్వారా రైతులతో విత్తన ఉత్పత్తి సాగిస్తున్నాయన్నారు. విత్తన ఉత్పత్తి భూమిలో పనిచేయడం వలన చర్మవ్యాధులు, క్యాన్సర్, గుండె జబ్బులు వస్తున్నాయని, రైతుల నుండి సేకరించే విత్తనాలకు న్యాయమైన ధర నిర్ణయించకుండా కంపెనీలు దోపిడీ చేస్తున్నాయన్నారు రైతు నుండి విత్తనం సేకరించిన తర్వాత మూడు మాసాలైన డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. గద్వాల జిల్లాలో 50వేల ఎకరాలలో నాణ్యతలేని ఆడ,మగ విత్తనాలు ఇవ్వడం వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. నాణ్యత లేని విత్తనాల మూలంగా ఏటా ఆరు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయి అన్నారు. తద్వారా రైతులు పెట్టుబడిని సైతం నష్టపోతున్నారని, 2014 నుండి మార్చి 24 వరకు వేల కేసులను విజిలెన్స్ శాఖ పట్టుకుందన్నారు. అయినప్పటికీ అధికారుల అండదండలతో కల్తీ విత్తన వ్యాపారం కొనసాగుతూనే ఉందన్నారు. రాష్ట్రాన్ని విత్తన గోదాముగా మారుస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విత్తన ఉత్పత్తి అభివృద్ధికి ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. విత్తన రైతుకు సాంకేతిక సలహాలు,వడ్డీ లేని రుణ సౌకర్యం కంపెనీలు కల్పించాలని డిమాండ్ చేశారు.పంట వేయడానికి ముందే విత్తన సేకరణ ధరను నిర్ణయించి అమలు చేయాలన్నారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాలకు కంపెనీలే బాధ్యత వహించాలన్నారు. విత్తన రైతులకు పంటల బీమా, రైతు బీమా ప్రీమియం కంపెనీలే చెల్లించాలన్నారు. విత్తన రైతులకు శాస్త్రవేత్తలతో సమావేశాలు ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇప్పించాలన్నారు. మార్కెట్ కమిటీల ద్వారా విత్తనోత్పత్తి రైతులకు సలహాలు, సూచనలు, విత్తన నిల్వ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విత్తన రైతులకు పెట్టుబడికి అనుగుణంగా బ్యాంకులో సహకార సంఘాలు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కురి వాసుదేవ రెడ్డి, చల్లారపు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు బాసిర సంపత్ రావు, గుండేటి వాసుదేవ్, సహాయ కార్యదర్శి శీలం అశోక్, జునూతుల జనార్దన్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు చేలుపూరి రాములు, కాయిత లింగారెడ్డి,రమాదేవి, పిట్టల తిరుపతి, దాసరి మొగిలి, యుగంధర్ రెడ్డి, భీమిరే రాజు, చంద్రమౌళి, నంద రాజయ్య, రజిత, లతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి విత్తన రైతు ప్రతినిధులు హాజరైనారు.

# టిపిసిసి చేనేత సెల్ గద్వాల జిల్లా కన్వీనర్ గా చిన్ని నాగరాజు.



కాంగ్రెస్ పార్టీనాయకుడు మేడం రామకృష్ణ.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

బుధవారంహైదరాబాద్ గాంధీభవన్,లోతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా(టిపిసిసి)చేనేత విభాగం జోగులాంబ గద్వాలజిల్లాఅధ్యక్షుడిగా చిన్ని నాగరాజుని నియమించి నియామక పత్రం అందజేయడం జరిగిందనీ కాంగ్రెస్ పార్టీనాయకుడు మేడమ్ రామకృష్ణ మీడియాకు తెలియజేశారు.అనంతరంచిన్నినాగరాజ్ మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి నాకు జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ పదవి ఇచ్చినందుకు గద్వాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్,సరిత.తిరుపతయ్యకి,గద్వాలమున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్ అన్నకి హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేసుకుంటూ,భవిష్యత్తులో చేనేత కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి చేనేత రంగసమస్యలపై నిరంతరం కృషిచేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ ఈకార్యక్రమంలో టిపిసిసి చేనేత విభాగం వర్కింగ్,ప్రెసిడెంట్,చిప్పా.వెంకటేశ్వర్లు,రంగారెడ్డి జిల్లా చేనేతవిభాగం అధ్యక్షులు రవికుమార్ ప్రధానకార్యదర్శినరసింగరావు గద్వాలచేనేత కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడం రామకృష్ణ, ఏలే నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఇప్పటికైనా విద్యారంగంపై చిన్న చూపును చూడకండి




రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 6,7 తేదీల్లో జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు జరుగుతున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, విద్యారంగంలో అనేకమైన సమస్యలు నెలకొన్నాయి ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ అక్షరాల ఎనిమిది వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు ఉన్న పరిస్థితి ఉంది వెంటనే విద్యార్థులకు రావలసినటువంటి పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని మరియు పాఠశాలల్లో ఆశ్రమ పాఠశాలల్లో, కాలేజీ హాస్టల్లలో ,విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను మరియు టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగంపై చిన్న చూపును వీడి విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా అనేకమైనటువంటి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తానని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్,జిల్లాల ప్రశాంత్నాయకులు నాగుల శివ, గద్దల సిద్ధార్థ, రోషన్, నవీన్, సాగర్, రాజు, నితిన్, ఉదయ్, మనీషా, రవళి, జోష్ణ, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ల జారీలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం...

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పని సుదర్శన్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి అని అన్ని పత్రికలతో సమానంగా చిన్న పత్రికలకు సైతం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని హైకోర్టు ధర్మాసనం తీర్పు నివ్వడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పని సుదర్శన్ ముదిరాజ్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఓదెల మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండల అధ్యక్షులు పని సుదర్శన్ ముదిరాజ్ మారం తిరుపతిరెడ్డి ఉపాధ్యక్షులు గత కొన్ని సంవత్సరాలుగా అక్రిడిటేషన్ల జారీ కోసం ప్రభుత్వం జారీ చేసిన 239 ఉత్తర్వులలో లోపాలను ఎత్తిచూపుతూ జీవోను రద్దు చేయాలని కోరుతున్న విషయం విధితమే.గత ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా చిన్న పత్రికలలో పనిచేసే జిల్లా, నియోజకవర్గస్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డులు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2016 లోని షెడ్యూల్ 'ఈ' ను హైకోర్టు కొట్టు వేయటం అభినందనీయమన్నారు. చిన్న పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని కోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. చిన్న పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏబిసిడి కేటగిరీలుగా విభజించడం సరైనది కాదని కోర్టు అభిప్రాయపడినట్లు వారు తెలిపారు. ఈ మేరకు హైకోర్టు ధర్మసనానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# వనపర్తి టౌన్ బస్సు ని ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి....

వనపర్తి: ప్రజా గొంతుక





ఆశ్చర్యపోయిన ప్రజానీకం ఆయన ఒక ఎమ్మెల్యే హంగు ఆర్భాటం నేను ఎమ్మెల్యే నన్నా అహంభావం ఆయనలో మచ్చుకైన కనిపించవు సాధారణ ప్రజానికంతో సామాన్యుడిలా కలిసిపోతాడు విద్యార్థుల, ఉద్యోగుల ప్రజల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలో సిటీ బస్సులో ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయని గుర్తించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలో లోకల్ సర్వీసును ప్రారంభించారు ప్రారంభించారు అంటే ఏదో రిబ్బన్ కట్ చేసి వెళ్ళిపోలేదు ఆయనా పట్టణంలో 10 కిలోమీటర్ల బస్సును డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లారు... ఎమ్మెల్యే డ్రైవింగ్ చేస్తున్నాడన్న విషయం ఒక్క నిమిషంలో పట్టణ మొత్తంలో హాట్ టాపిక్ గామారిపోయింది. దాంతో డ్రైవింగ్ చేసే ఎమ్మెల్యేలను చూసేందుకు పట్టణవాసులు, ప్రజలు ఎగబడి పోయారుప్రజలతో మమేకమే ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి వనపర్తి ఎమ్మెల్యేగా రావడం వనపర్తి నియోజకవర్గానికి శుభసూచకమని వారు ఎమ్మెల్యే ని అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని మొదటగా వనపర్తి పట్టణ విద్యార్థుల, సామాన్య ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఈ బస్సును ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు

# ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు పట్టించడం ఎంతో శ్రేయస్కరం




ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూర్ మండల కేంద్రంలో తల్లిపాల వారత్సవాలు సందర్భంగాఇప్పుడే పుట్టిన బిడ్డలకు పుట్టినప్పటినుంచి ఆరు నెలల వరకు తల్లిపాలను తప్పనిసరిగా పట్టించాలని బిఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని 5 అంగన్వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ, గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వాణి జానకి ఉన్నారు

# జాతీయ చేనేత దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగాయాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రం లోని త్రినిటీ విద్యాసంస్థలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ కం ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జీని మంజుల విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచానికి ఆధునిక సంస్కృతి సంస్కారాన్ని (దుస్తులు ధరించడాన్ని )నేర్పింది అని పత్తి నుంచి దారాన్ని వడకడం కండలకు చుట్టడం, రంగులు అద్దడం,మగ్గంపై సరి చేయడం, నాడను ఆడించడం ఎలా జరుగుతదో సవివరంగా తెలుపుతూ నేత కుటుంబీకుల పనితనాన్ని, వారు పై విధంగా నేసిన చీరలు,పంచలు,కండువాలు ఇతరత్ర ధరించే బట్టలు వాటిలో పట్టు, కాటన్ దుస్తులు ప్రాముఖ్యతను తెలుపుతూ మనిషి అందాన్నే కాక సంస్కారాన్ని తెలిపే విధంగా ఉంటాయని ప్రత్యేకంగా కాటన్ నేత దుస్తులు ఎండకు చల్లగా చెమటను పీల్చే విధంగా చలికి వెచ్చగా మనిషి యొక్క శరీరానికి అనుగుణంగా ఉంటాయని,వీటిని గాంధీజీ లాంటి వ్యక్తులు ధరించారు అని తెలిపారు. గాంధీజీ స్వయంగా దారం వడకడం బట్టలు నేయడం చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు చేనేత బట్టలలో రావడం సంతోషంగా ఉంది అన్నారు. విద్యార్థుల గాంధీ వేషధారణ చూసి కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో చైర్మన్ కేవీబి కృష్ణ రావు సమన్వయకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూసేకరణ భూములలో పంటలు పండించవద్దు....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులు నెల రోజులలో ప్రారంభమవుతాయని, ఈ ప్రాజెక్టు కింద నిర్వహించిన భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులు భూములలో వానాకాలం పంటలు సాగు చేయవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి భూ సేకరణ అంశం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరంగల్ మంచిర్యాల 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి మంథని, ముత్తారం, రామగిరి పరిధిలోని 16 గ్రామాలలో దాదాపు 1400 మంది రైతులకు చెందిన 500 ఎకరాల భూసేకరణ చేస్తున్నామని, ఇప్పటి వరకు 300 మంది రైతులకు 5 కోట్ల పరిహార సొమ్ము చెల్లింపు చేశామని అన్నారు. రైతులకు భూసేకరణ పరిహార సొమ్ము చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. ఆర్బిట్రేషన్ ప్రక్రియ ద్వారా రైతులకు మెరుగైన పరిహారం అందుతుందని, దాదాపు ఎకరానికి 20 లక్షల వరకు వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఆర్బిట్రేషన్ కు రైతులు ముందుకు వచ్చే విధంగా తహసీల్దార్లు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో గ్రామాల వారీగా సేకరించాల్సిన భూమి పై తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత భూమిని జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భూ సేకరణ కింద కోల్పోతున్న 500 ఎకరాలలో ప్రస్తుత వానాకాలం పంట సాగు చేయడానికి వీలు లేదని, ఈ భూములలో ఎటువంటి పంటలు వేయవద్దని, నెల రోజుల వ్యవధిలో జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, ఈ భూములలో పంట వేస్తే ఎటువంటి నష్టపరిహారం చెల్లించడం జరగదని, ఈ అంశాన్ని రైతుల కు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం మంథనిలోని 50 పడకల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో జరిగే ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్, సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఆసుపత్రి తనిఖీలు గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతులకు ప్రేమతో రుతుప్రేమ అవగాహన...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి టౌన్ లోని శ్రీ చైతన్య వోకేషనల్ కళాశాల నందు ఉన్నత విద్య మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్కాలర్షిప్ పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ,,ఉన్నత విద్యలో వస్తున్నటువంటి మార్పులు మరియు ప్రభుత్వ స్కాలర్షిప్ యొక్క ప్రాముఖ్యత, చదువు కు డబ్బు ఎప్పుడు సమస్య కాదని, ప్రభుత్వం చాల రకాల స్కాలర్ షిప్ లు అందిస్తుంది అని, మహిళలలో వచ్చే రకరకాల వ్యాదులు,రుతు క్రమం మరియు పరిశుభ్రత గురించి మహిళా సాధికారత నేపథ్యం గురించి విద్యార్థులతో చర్చించారు. అలాగే జెండర్ స్పెషలిస్టులు జే. సుచరిత మరియు సీ. హెచ్. స్వప్న మాట్లాడుతూ,, లింగ వివక్షత, లింగ నిర్ధారణ, టోల్ ఫ్రీ నెంబర్లు, సైబర్ నేరాల గురించి వివరించారు. స్పెషలిస్టు ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య రాణి మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు వాటి ఆచరణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్ ,వైస్ ప్రిన్సిపాల్ మహేందర్,అధ్యాపకులు సుదీర్,మనోజ్,రవి,క్రిష్ణవేణి,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి నిల్వలను పూర్తి స్థాయిలో తొలగించాలి...

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ రామగిరి మండలం రత్నాపూర్, పన్నూరు గ్రామాలలో జరుగుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామాలలోని సోప్ కిట్లు, డంపింగ్ యార్డ్ , మురికి కాలువలో శుభ్రం చేయడం తదితర పనులను అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మురికి కాల్వలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని, నీరు అధికంగా నిలిచే లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన ట్రెంచ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు అధికమై సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, మన జిల్లాలో ఎక్కడ నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, ఇండ్లలో కూడా పాత కూలర్లు టైర్లలో, మీరు ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోనేలా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామాలలో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి వేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో అవసరమైన చోట సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి.

ఎంఈఓ సురేందర్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/ కాల్వశ్రీరాంపూర్



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని పెంతల అభిజ్ఞ రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలకు ఎంపికైన విషయం విదితమే. పెద్దపల్లి జిల్లా నుంచి అభిజ్ఞ మాత్రమే సెలెక్ట్ కావడంతో ఆమెను ఉపాధ్యాయులు, అధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పలువురు అభినందించారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి సిరిమల్ల మహేష్, ఇతర ఉపాధ్యాయ బృందం పెంతల అభిజ్ఞకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆమెకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అభిజ్ఞ బాగా చదువుతూ ఆటల్లో అగ్రస్థానంలో నిలవాలని వారు కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్న అభిజ్ఞ తండ్రి రమేష్ ను కూడా శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేందర్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువు, ఆటల్లో ప్రత్యేక శిక్షణనిచ్చి మెరికల్లాంటి పిల్లల్ని తయారు చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఎంఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ మహేష్, ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, అమ్మాయి తండ్రి పెంతల రమేష్, ముంజాల హరికృష్ణ, పులి శ్రీనివాస రెడ్డి, సిఆర్పిలు కుంట కుమారస్వామి, చంద్రకళ, ఎమ్మార్సీ సిబ్బంది జాలిగం రమేష్, సుంకరి రమేష్,, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ఆప్కో కార్పొరేషన్ ను పున: ప్రారంభించాలి

జాతీయ చేనేత దినోత్సవం వేడుకల్లో పద్మశాలీల విన్నపం



ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ పట్టణంలో బుధవారం పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా పట్టణ ప్రధాన వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించినారు ఈ సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వనం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆడేపు తిరుపతి . జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ చౌక్ నుండి సూపర్ బజార్ మీదుగా ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత వస్త్ర రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి కార్పొరేషన్ ను ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశంలో అరకోరా నిధులు కేటాయించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ఆప్కో కార్పొరేషన్ ను మళ్లీ పునః ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. చేనేత రంగంపై ఆధారపడ్డ కార్మికులకు ఇన్సూరెన్స్, సబ్సిడీ, ప్రత్యేక నిధులను మంజూరు చేసి వారి నేసినట్టున్నటువంటి వస్త్రాలను ప్రభుత్వమే ఖరీదు చేయాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో నడుస్తున్న ప్రభుత్వ స్కూల్స్, హాస్టల్స్ లో ఖాదీ వస్త్రాలను ధరించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వేముల వెంకటేశం, ఉపాధ్యక్షులు ఆడేపు కృష్ణకుమార్, స్టీరింగ్ కమిటీ నాయకులు లక్ష్మణ్, బోద్దుల మల్లేష్, సాంబార్ వెంకటస్వామి, సహాయ కార్యదర్శి వేముల అశోక్, బండారి రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండ కుమార్, పినుమల్ల శివప్రసాద్, మీడియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిలుమాల్ల గట్టయ్య, రమేష్, సంతోష్, సత్యం, రాజేందర్, హరిప్రసాద్, రాజు, గణేష్ పాల్గొన్నారు.

# బిజెపి మున్సిపల్ శాఖ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని, రైతు రుణమాఫీలో చాలా లోటు పాట్లు ఉన్నాయని, ప్రభుత్వం అసెంబ్లీలో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ బూటకమని, జాబ్ కాలెండర్ లో టెట్ లాంటి అర్హత పరీక్షలను కూడా జాబ్లో చేర్చడం జరిగిందని, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ అమలు చేయడం లేదని, చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయడం లేదని, ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల అనుచరులవే బెల్టు షాపులు ఎక్కువగా ఉన్నాయని, వాళ్ల అనుచరులవే భూ దండాలు, భూకబ్జాలు పాల్పడుతున్నారని, పరిపాలన పక్కకు పెట్టి, ప్రజా సమస్యలను పక్కకు పెట్టి, అసెంబ్లీలో వ్యక్తిగత దూషణలకే పాల్పడ్డారని, ఇది ఎక్కువ కాలం నిలిచే ప్రభుత్వం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో దోనూరు వీరారెడ్డి, దూడల బిక్షం గౌడ్, రమణగుని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, ఆలే చిరంజీవి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం, రూరల్ మండల అధ్యక్షులు చినుకుని మల్లేష్ యాదవ్, ఉబ్బు బుచ్చయ్య, పాలకూరల జంగయ్య గౌడ్ కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, బుడ్డ సురేష్, బత్తుల జనార్ధన్, కడవేరు పాండు, తడక సురేఖ, గోశిక నీరజ పురుషోత్తం, వనం ధనుంజయ, కడారి ఐలయ్య, గుజ్జుల శ్రీనివాసరెడ్డి, ఉష్కాగుల శ్రీశైలం, సందగళ్ళ కిరణ్, అమృతం దశరథ, మలిగే రవి, మారగోని గణేశా, నల్ల శివప్రసాద్, గట్టుముగలయ్య, తూర్పునూరి లక్ష్మణ్, ఊదరి రంగయ్య, పర్ని శేఖర్ రెడ్డి, ఉడుగు విజయలక్ష్మి, కానుగు కొండల్, పాలెం అశోక్, ఊదరి రాజు, బడుగు ధనుంజయ, కంచర్ల వెంకటరెడ్డి, తేలుకుంట్ల శ్రీధర్, లగోని పాండు, గోసుక ధనుంజయ, బడుగు ధనుంజయ, ఈ దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది. పదవ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులను సన్మానించడం జరిగినది

# బయ్యారం కేజీబీవీ స్కూల్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం

విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణి. ఎస్సై తిరుపతి

ప్రజా గొంతుక /బయ్యారం/ ఆగస్టు/ 7




బయ్యారం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ విద్యార్థినిలకు సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్,మైనర్ బాలికలకు వివాహాలపై అవగాహన కార్యక్రమమును ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ వల్ల అనేక అనర్ధాలు ఉన్నాయని వాటి వల్ల సైబర్ నేరగాళ్లు స్మార్ట్ ఫోనులకు వచ్చే పలు రకాల యాప్స్ ను చూసుకోకుండా ఓపెన్ చేస్తే మన అకౌంట్ లోని డబ్బులు మనకు తెలియకుండానే దోచేయడం జరుగుతుందని దీనిపై విద్యార్థులకు పేరెంట్స్ పూర్తి అవగాహన చేయాలని కోరారు.విద్యార్థినిలు కష్టపడి చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆంకాంక్షించారు.అదే విదంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉచ్ఛహాన్ని నింపుతాయని ప్రతి రోజు వ్యాయామం చెయ్యాలని తెలిపారు.విద్యార్థినిలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్కూల్ స్పెషల్ ఆఫీసర్, పీజీ సిఆర్టి, యూజీ సిఆర్టి,టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ కోర్టు నూతన జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన గణేష్

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా దుర్గం గణేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గోదావరిఖని కోర్టు నుండి సుల్తానాబాద్ కోర్టుకు బదలీపై వచ్చిన గణేష్ కు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక న్యాయవాదులు ఆయనకు స్వాగతం పలికి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ తో పాటు ఏపీపీ శ్యాం ప్రసాద్, ఏజిపి ఆవుల లక్ష్మీరాజంతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



# మండల కేంద్రం లో బ్రదర్స్ హెయిర్ సెల్యూన్ షాప్ ప్రారంభోత్సవం



ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల కేంద్రం లో బుధవారం రోజున బ్రదర్స్ హెయిర్ సెల్యూన్ షాప్ నీ ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలోడీసీసీ ఉప అద్యక్షులు భీంరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు రాము,సలీమ్,ఆనందం,రాములు,లింగం,మాసయ్య,మణికంఠ, చిన్నయ్యా,యాదయ్య,కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల విశిష్టత పై అవగాహన కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిల్లా గవర్నర్ పిలుపు మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీ నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల విశిష్టత పై గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన అనంతరం పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కో–ఆర్డినేటర్ లయన్ మాటేటి శ్రీనివాస్ మాట్లాడుతూ... తల్లిపాల యొక్క ప్రాధాన్యతను తెలుపడానికి ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారని, అమృతతుల్యమైన తల్లిపాలలో శిశువు యొక్క సమగ్రాభివృద్ధికి కావలసిన పిండి పదార్థాలు, క్యాల్షియం, ఐరన్, ఖనిజాలు, విటమిన్లతో పాటు వివిధ పోషకాలతో కూడిన ఆహారం సమపాళ్లలో లభిస్తాయని అంతేకాకుండా తల్లి రొమ్ము పాలు ఇవ్వడం వలన న్యుమోనియా, కామెర్లు లాంటి వైరస్ లను ఎదుర్కోవదాంతో పాటు జీవితకాలం అత్యంత సహజసిద్ధంగా రక్షించే చక్కని టీకాగా పనిచేస్తుందని తద్వార తల్లికి రొమ్ము క్యాన్సర్ మధుమేహం, గుండెపోటు వంటి వ్యాధులు రాకుండా అడ్డుకుంటుందని తెలుపుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తల్లిపాలను తమ బిడ్డలకు అందించి మంచి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, కోశాధికారి పూసాల సాంబమూర్తి, సభ్యులు ఆడెపు సదానందం, దాసరి ప్రసాద్, నాగ మల్ల ప్రశాంత్ కుమార్ ఎఎనుఎం శారద, అంగన్వాడి టీచర్ లు విజయలక్ష్మి, అంజలి, ఆశా వర్కర్ లు స్వరూప, సుగుణ, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి రోజు కనీసం 120 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలి.....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి
:



జిల్లాలో ఉన్న ఆర్.బి.ఎస్.కే వాహనాల ద్వారా ప్రతిరోజు కనీసం 120 మాది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్.బి.ఎస్.కే సేవలు , ఎన్.సి.డి సర్వే పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన పెద్దపల్లి జిల్లాలో మొత్తం 10 ఆర్.బి.ఎస్.కే వాహనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి వాహనంలో వైద్యులు, ఫార్మసీస్ట్, ఏఎన్ఎం బృందంగా ఏర్పడి జిల్లాలోని వివిధ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శిస్తూ పిల్లల ఎదుగుదలను, వారి ఆరోగ్యానికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వాహనాలతో ప్రతి రోజు కనీసం 120 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, వివిధ రకాల చికిత్సలు అవసరం ఉన్న పిల్లలను ఆసుపత్రి రిఫర్ చేసి ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గుండె, కాలేయం సంబంధిత సమస్యలు ఉన్న పిల్లలకు హైదరాబాదులో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.సి.డి స్క్రీనింగ్ క్రింద మన జిల్లాలో 30కి పైగా వయసు గల జనాభాను స్క్రీనింగ్ పక్కాగా చేయాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏఎన్ఎం ఆధ్వర్యంలో ఎన్.సి.డి స్క్రీనింగ్ సజావుగా నిర్వహించి బీపి, షుగర్ గుర్తించిన రోగులకు వైద్యాధికారి సూచనల మేరకు అవసరమైన చికిత్స చేయాలని, బీపి, షుగర్ లెవెల్స్ సాధారణంగా ఉండేందుకు వాడాల్సిన మందులను పంపిణీ చేసి వారిని రెగ్యులర్ గా ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఐసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలో ఉన్న 36 పాఠశాల సముదాయాలను బలోపేతం చేయాలని, పాఠశాల సముదాయాల్లోని పాఠశాలల పనితీరు మెరుగుపరిచే దిశగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల సముదాయాల పనితీరు మెరుగుపరచడం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పాఠశాల సముదాయాల ప్రధానోపాధ్యాయులు వారి పరిధిలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోనే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లోనే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం మేరకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధించే విధంగా అవసరమైన సలహాలు సూచనలు అందజేయాలని, పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు వారి పరిధిలోని పాఠశాలలను సందర్శిస్తూ అక్కడ విద్యాబోధనను పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి నెల పాఠశాల సముదాయం పరిధిలోని పాఠశాలల పని తీరు పై రివ్యూ సమావేశం నిర్వహించుకోవాలని, ఈ సమావేశాల్లో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి పీఎం షైక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహించాలి

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహించాలి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్,నాగర్?కర్నూల్? జిల్లా కలెక్టర్? బాదావత్? సంతోష్? నాగర్ కర్నూలు జిల్లాలో స్వచ్ఛదనం...పచ్చదనంలో పాల్గొన్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్? శరత్?, జిల్లా కలెక్టర్? బాదావత్? సంతోష్? అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలోగిరిజనులతో కలిసి ప్రత్యేకంగా మాట్లాడిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్? శరత్?రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహించి పూర్తి స్థాయిలో విజయవంతమయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. బుధవారం స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ప్రత్యేక అధికారిగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్, జిల్లా కలెక్టర్? అమ్రామాద్? మండలంలోని మాచారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా డాక్టర్? శరత్?కు జిల్లా కలెక్టర్? సంతోష్? , జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్? గోపిడీలు పూలమొక్కను అందచేసి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్రామాద్?లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్? శరత్?, మహిళలు అధికారులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి శరత్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఎంతో బాధ్యతాయుతంగా చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారుల నుంచి పట్టణ, గ్రామస్థాయి అధికారులు ప్రజలకు తెలియజేయడంతో పాటు వారితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా అప్పుడే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని ఆయన అధికారులకు తెలిపారు. అనంతరం గ్రామంలోని కమ్యూనిటీ భవనం వద్ద న నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించి నీరు ఇంకు గుంతలోకి వచ్చేలా చేయడం పట్ల అక్కడ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇళ్ళల్లో, పాఠశాలలు, కార్యాలయాల వద్ద తప్పకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని ముఖ్య కార్యదర్శి కోరారు. ప్రభుత్వం ద్వారా రైతులకు రుణమాఫీ, రైతుబంధుతో పాటు ఆయా పథకాలు, వారికి అందుతున్న తీరును, అందుకు సంబంధించిన వివరాలను గ్రామస్తులను అడిగితెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఆధార్, రేషన్? కార్డులు లేని వారు ఎంత మంది ఉన్నారనే విషయాలను తెలుసుకొని... ఇప్పటికీ రేషన్? కార్డులు లేని వారు వారి వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా డి.టి.డబ్ల్యూ.ఓ కు సూచించారు. ఈ సందర్భంగా తమకు ఐటీడీఏ కింద బోర్లు వేయించాల్సిందిగా కొందరు రైతులు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్? శరత్? దృష్టికి తీసుకురాగా... అందుకు సంబంధించిన పూర్తి వివరాలు పరిశీలించి బోర్లు వేయిస్తామని రైతులకు తెలిపారు. అలాగే మరికొందరు కొత్తగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని విన్నవించుకోగా అందుకు స్పందించిన డాక్టర్? శరత్? ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న నర్సరీని పరిశీలించిన అధికారులు గ్రామస్తులకు అవసరమైన మొక్కలను నర్సరీలో పెంచాలని... ప్రస్తుతం అవి అందుబాటులో లేనట్లయితే వేరే చోట నుంచి తెప్పించి గ్రామస్తులకు అందచేసి వారితో మొక్కలను నాటించి వాటిని పెరిగి పెద్దవిగా అయ్యేలా చూడాల్సిందిగా సూచించారు. దీంతో పాటు గ్రామంలో డంపింగ్? యార్డును పరిశీలించి తడి, పొడి చెత్తను వేరువేరుగా వేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్? శరత్? సూచించారు. అనంతరం అధికారులు గ్రామంలోని సీతారామాజంజనేయుల స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పనులు, కార్యక్రమాల పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దేవ సహాయం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి చిన్న ఓబులేష్ జిల్లా పంచాయతీరాజ్? శాఖ అధికారి కృష్ణ, అమ్రాబాద్ పంచాయతీ కార్యదర్శి పి.మల్లేష్,గ్రామీణాభివృద్ధి అటవీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి...

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:






రైస్ మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి 2023–24 సంవత్సర ఖరీఫ్, రబీ వడ్ల సిఎంఆర్ రైస్ డెలివరీ పై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్తో కలిసి జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2023–24 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ రబీ సీజన్లో సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లుల వారీగా సిఎంఆర్ రైతు డెలివరీ లక్ష్యాలు కేటాయించడం జరిగిందని, వీటిని రైస్ మిల్లులు సకాలంలో పూర్తిచేసేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైస్ మిల్లుల లక్ష్యాల పూర్తి పై అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రైస్ డెలివరీ గడువులోగా అందించేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. 2024–25 వానాకాలం సాగు క్రింద జరుగుతున్న వరి పంట సాగు విస్తీర్ణం, రాబోతున్న ధాన్యం దిగుబడి తగిన విధంగా ధాన్యం కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ , జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పాలు అమృతం : డాక్టర్ అనిల్ కుమార్



ముగిసిన తల్లిపాల వారోత్సవాలు
ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

అమ్మ పాలు అమృతతుల్యమని డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణం లోని 22వ వార్డు అంగన్వాడీ సెంటర్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ మెట్పల్లి ప్రాజెక్టు సిడిపిఓ మనీ ,డాక్టర్ అనిల్ కుమార్, వార్డు కౌన్సిలర్ మాడవేణి నరేష్ లు,హాజరైనారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను వివరించారు. తల్లిపాల గురించి అదేవిధంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం వార్డు కౌన్సిలర్ నరేష్ మాట్లాడుతూ ఏటా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లీబిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంత అవసరమో వివరించారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని నరేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సాయిశ్వరీ. కౌన్సిలర్ మాడవేణి నరేష్ , ఏఎన్ఎం రజిత ఆశ వర్కర్ విజయలక్ష్మి ,ఆయమ్మ రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ సేవలు మరువలేనివి

కేరళ వై నాడులో వర్షం వరద విపత్తు నెలకొనడంతో మూడు గ్రామాలకు వెళ్లే ప్రజలకు దారి లేక ఇబ్బంది పడుతుంటే 16 గంటల్లో 190 అడుగుల పొడవైన వంతెన నిర్మించి కీలక పాత్ర పోషించిన రాజు కుమార్ ఆర్మీకి ఘనంగా సన్మానం

పిఎన్పిఎస్. వ్యవస్థాపకులు రాఘవేందర్ గౌడ్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలో బండ వెలికిచర్ల గ్రామానికి చెందిన రాజ్ కుమార్ ఆర్మీ ఇంజనీర్ విధుల్లో భాగంగా ఇటీవలే కేరళలో వై నాడులో వర్షం వరద బీభత్సంతో ప్రజలు గ్రామాలు దాటకుండా ఇబ్బందులు నెలకొన్నాయి. ఈ గ్రామాలు సైతం దారి లేక వరదలో కొట్టుకపోయే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో 16 గంటల్లో 190 అడుగుల పొడవైన వంతెన నిర్మించడంలో రాజకుమార్ ఆర్మీ పాత్ర కీలక పాత్ర పోషించారు. ఈ వ్యక్తి స్థానిక మండల ప్రాంతానికి సంబంధించిన వ్యక్తి కావడంతో దేశ రక్షణకై దేశభక్తి విపత్తు నెలకొతన విధులు నిబద్ధతగా చేయడంలో భాగంగా రాజ్ కుమార్ ఆర్మీ ఇంజనీర్ని అభినందిస్తూ రాజ్ కుమార్ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలంటూ పిఎన్ పిఎస్ వ్యవస్థాపకులు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు,రాజు కుమార్ ఆర్మీ ఇంజనీర్ని అభినందించి కుల్కచర్ల మండల ప్రధాన చౌరస్తాలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, బిజెపి జిల్లా నాయకులు చంద్ర లింగం,గాదె మహిపాల్, రవి, రాఘవేంద్ర చారి,మాజీ సర్పంచ్ రవిలాల్,వినోద్ కుమార్, భీమయ్య,హనుమంతు, బొమ్మిడిపల్లి భాస్కర్,రాజు, తదితరులు పాల్గొన్నారు



## జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక సందర్శన



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల ఆసుపత్రిని బుధవారం రోజున డాక్టర్ సమయుద్దిన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ సందర్శించారు. అందిస్తున్న సేవలను మరియు వ్యాక్సినేషన్ సేవలను పర్యవేక్షించారు మరియు డయాలసిస్ కేంద్రము ఎలా పనిచేస్తుందో వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సమయాదిన్ ని మరియు జిల్ ఇమ్మైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ ని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వేముల సునీత దేవి పర్యంలో పలువురిని ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆసుపత్రి గ్రేడ్ వన్ ఫార్మసిస్ట్ అనూజ్ కుమార్ మరియు ఫార్మసిస్ట్ లు చిలువేరి ఉదయ ప్రసాద్ ,చిరంజీవి మరియు అనురాధ హెడ్ నర్సులు లలితా మేరీ మరియు దేవిక కంప్యూటర్ కమ్రుద్దీన్ మిరియం ఏఎన్ఎం మరియు ముక్తార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం ప్రక్కనున్న సర్వే నెం.467 ప్రభుత్వ స్థలాన్ని బుర్ర లక్ష్మి భర్త కనుకయ్య కబ్జా చేసి 15 రోజుల క్రితం ప్రహరీ గోడ నిర్మించినారు. ఇందుకు మున్సిపల్ అధికారులు అనుమతించారు. ఈ సర్వే నెంబర్ ప్రక్కనే ఉన్న వ్యక్తి పట్టాదారు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినారు. ప్రక్కనే ఉన్న సర్వే నెం. 654 పట్టాదారు స్థల విషయమై బుర్ర కనుకయ్య గండికోట సమ్మయ్య మరియు ఎం.ఏ హుస్సేన్ మధ్య కోర్టులో వివాదం జరుగుచున్నది. 21-02-2018 అడ్వకేట్ కమీషనర్ ఆద్వర్యంలో ఈ రెండు సర్వే నెం.467,654 స్థలాన్ని రెవెన్యూ అధికారులు కొలతలు వేసినారు. 467 సర్వే నెంబర్ లోని 0.09 గుంటల స్థలం ధర్మారం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ స్థలంగా నిర్ణయిమచినారు. అడ్వకేట్ జనరల్ కు ప్రభుత్వ స్థలమని రెవెన్యూ అధికారులు రిపోర్టు ఇచ్చినారు. ఇదే స్థలంలో ప్రభుత్వ స్థలంగా నిర్ణయించినారు. 0.09 గుంటల స్థలాన్ని పట్టాదారు కబ్జా చేసాడు. ఇందు కోసం జమ్మికుంట డిప్యూటి తహశీల్దార్ సమ్మయ్య గారు ప్రభుత్వ స్థలాన్ని సర్వే నెంబర్ 467ను ప్రైవేట్ స్థలంగా తప్పుడు రిపోర్టుతో మున్సిపల్ అధికారులకు రిపోర్టు ఇచ్చినారు. దీనితో ప్రభుత్వ స్థలాన్ని అధికారుల సహకారంతో కబ్జా చేసినారని మాకు తెలిసింది. ఈవిషయమై పూర్తిగా పరిశీలించి ప్రభుత్వ స్థలమైన (467) సర్వే నెంబర్ను కాపాడాలని నిర్మించిన గోడను కూలగొట్టాలని కోరుచున్నాము. 467 ప్రభుత్వ స్థలంగా 2018 లో మండల సర్వేయర్ అడ్వకేట్ జనరల్ అందజేసిన లేఖను జతపరుస్తున్నాను. స్థల ఆక్రమణలపై పత్రికలలో వచ్చిన వార్తను జతపరుస్తున్నాను. అడ్వకేట్ జనరల్కు రెవెన్యూ సర్వేయర్ ఇచ్చిన నక్షను జతపరుస్తున్నాను.

## సారూ... మీ సేవలు మరువలేనివి




బదిలీపై వెళ్లిన గురువులకు ఆప్యాయతతో సన్మానం
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజహిద్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన,బడిలోకి కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురువును మించిన దైవం మరొకటి లేదు,గురువులే విద్యార్థులకు విద్యా ప్రదాతలు,మా భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు మీరు లేని లోటు మరువలేనిదని అంటూ..బదిలీపై వెళ్లిన గురువులకు ఘనంగా వీడ్కోలు పలికారు. పాఠశాల పురాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని గ్రామంలో ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రారంభానికి ఆజ్యం పోసింది ఈ గురువులేనని అన్నారు. పాఠశాలపై మమకారం,విద్యార్థులపై ఆప్యాయత గ్రామాభివృద్ధిలో పాలుపంచుకునే విధంగా తమ వంతు కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పాఠశాలలో విద్యార్థులకు బాల్యం నుండి ఓనమాలు నేర్పించి,విద్యార్థికి విద్య బాటలు వేసిన గురువుల సేవలు ఎంతో విలువైనదని ఆయన అన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు గ్రామానికి విద్యార్థులకు చేసిన సేవలు గురించి వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యా నేర్పిన గురువులు బదిలీపై వెళ్లడంతో కన్నీటితో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ ఆనంద్, అనంతయ్య, పెంటయ్య,వెంకట్,ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రామకోటి రామరాజు కు సేవారత్న పురస్కారం

ప్రజా గొంతుక హైదరాబాద్




వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి బుధవారం నాడు హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభలో లక్ష్మీ ప్రసన్న చారిటేబుల్ సంస్థ వారు ఉత్తమ సేవా పురస్కారాలను ప్రధానం చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గత 25సంవత్సరాల నుండి చేస్తున్నటువంటి ఆధ్యాత్మిక, సామాజిక సేవలను గుర్తించి సేవారత్న పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. వారిలో ఇంటర్ నేషనల్ వైశ్య పెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోల్ ఆనంద భాస్కర్, ప్రజా ఉద్యమ గాయకుడు ఏపూరి సోమ్మన్న లు ఉన్నారు . ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు లక్ష్మీ ప్రసన్న, సామ శ్రీధర్, పంజాల వెంకటేష్ గౌడ్, సామ ప్రశాంతి, వంగపల్లి అంజయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నల్లచెరువు గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతి



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆ గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేకు అందజేసిన వినతి పత్రంలో నల్లచెరువు ప్రభుత్వ పాఠశాలకు,సిసి రోడ్ల నిర్మాణానికి,భూగర్భ మురుగునీటి కాల్వ నిర్మాణానికి,నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరినట్లు ఆ గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ బోదాసు శ్రీశైలం,మల్లయ్య,కట్ట జంగయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు
వనపర్తి: ప్రజా గొంతుక



వనపర్తి జిల్లాలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నేత కార్మికులతో కలిసి చేనేత దినోత్సవాన్నీ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో చేనేతరంగాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సోమవారం అధికారులు చేనేత వస్త్రాలను ధరించే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో ఉత్పత్తి చేసిన చేనేత చీరలను కలెక్టరేట్లో ప్రదర్శనకు ఉంచే విధంగా సూచిస్తామని తెలిపారు. చేనేత కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అన్ని పారిశ్రామిక సంఘం వెల్టురు కు రూ. 20,04,410 ల పావుల వడ్డీ సబ్సిడీ చెక్కును అందజేసారు. అనంతరం చేనేత దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన కొత్తకోట విద్యార్థులకు, చేనేత కార్మికులకు ప్రశంసా పత్రాలు, మెమొంటొ లతో సత్కరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పి.డి.డి.ఆర్డీవో ఉమాదేవి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, అడిషనల్ డి.ఆర్.డి. ఒ సెర్ప్ భీమయ్య, చేనేత కార్మికులు, గెలుపొందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లంచం ఇవ్వకండి మాకు సమాచారం మాత్రమే ఇవ్వండి

సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరు సుదర్శనం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పెద్దపల్లి సర్కిల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా విద్యుత్ సంస్థ అత్యంత విలువలు ఆచరిస్తున్నదని, విద్యుత్ వినియోగదారులకు సురక్షితమైన,విశ్వసనీయమైన, నిరంతరాయమైన, నాణ్యమైన విద్యుత్తును సరసమైన ధరతో అందిస్తున్నదని, మంచి వాణిజ్య పద్ధతులు, మంచి వ్యాపార నీతిని అనుసరించి వాటాదారులందరికి సహేతుకమైన రాబడిని అందించిడంలో తోడ్పాటునిస్తున్నదని, అవినీతి రహిత వ్యవస్థను ఏర్పాటుకు నిబద్ధతతో ముందుకు పోతున్నదని సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరు సుదర్శనం తెలిపారు. పై విలువలను సంస్థ సాధించడంలో విద్యుత్ వినియోగదారుల సహాయము కోరుతు ముఖ్యంగా అవినీతి రహిత వ్యవస్థను ఏర్పాటుకు టిజిఎన్పిడిసిఎల్ నిబద్ధతతో ఉందని, ఈ సందర్భంగా "లంచం ఇవ్వకండి మాకు సమాచారం ఇవ్వండి - లంచం ఇవ్వడం, తీసుకోవడం చట్టరీత్యా నేరం (అవినీతి నిరోధం చట్టం 1988) ప్రకారం" అని తెలిపే వాల్ స్టికర్లు, ఫోం బోర్డులను సర్కిల్ పరిధిలో అన్ని ఆఫీస్ కార్యాలయంలో ఏర్పాటు చేశామని , సబ్ స్టేషన్ లో కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా అవినీతి రహిత వ్యవస్థను ఏర్పాటుకు సహకరించాలని కోరుతు తమ ఫిర్యాదులను ఫోం బోర్డు, స్టికర్లపై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి లేదా టోల్ ఫ్రీ నెం.1064 నంబరుకు లేదా మొబైల్ నం.9281033233 కు ఫోన్ చేసి తెలపాలని విజ్ఞప్తి చేయడమైనది.

## బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో వసంత్ విహార్ ఫేస్-1 కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులను



స్థానిక కార్పొరేటర్ బడంగ్ పేట్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో వసంత్ విహార్ ఫేస్-1 కాలనీ, డ్రైనేజీ పనులకు ప్రారంభోత్సవం చేయుటకు మున్సిపల్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి,డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి, మరియు 28వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ బడంగ్ పేట్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, మున్సిపల్ అధికారులు కూడా పాల్గొన్నారు కాలనీ నుండి ఎక్కువ సంఖ్యలో కాలనీవాసులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు. కాలనీవాసులు ప్రత్యేకంగా స్థానిక కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, కార్యక్రమలో కాలనీ అధ్యక్షులు ఎ.కృష్ణారెడ్డి, నరేష్, భీమ్ రెడ్డి, ఆమడపురం రాజు గౌడ్, పోచయ్య, రాఘవేంద్ర గౌడ్, శ్రీ హర్ష, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మణి, మదన్ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, కొండల్ రెడ్డి, పర్వతయ్య, తిరుమలయ్య, చారి, వెంకటేష్, వేణుగోపాల్ గౌడ్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం ప్రోగ్రామ్ లో కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ పాదయాత్ర



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ న్యూ ఎల్ బీ నగర్ లో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం కాలనీ సంక్షేమ సంఘము నాయకులు డివిజన్ సీనియర్ నాయకులతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ వారి దృష్టకి వచ్చిన స్థానిక సమస్యలు డ్రెనేజి లైన్లు,13 వీధుల్లో చెట్ల కొమ్మలు కరెంట్ తీగలకు తగులుతున్నాయి కొమ్మలు తొలిగించుట,,పెండింగ్ సీసీ రోడ్లు 12 వీధిల్లో వేయుట,ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ జహర్ లాల్ గారు,నాక్ ఏఈ నాగరాజు,శానిటేషన్ జవాన్ చందర్,ఎలక్ట్రికల్ చంద్రశేఖర్,యు జీడీ రాజు,ఏంటా మాలజీ సాయి కృష్ణ,సీ ఓ కృష్ణ,స్ట్రీట్ లైట్స్ నరేష్, 128 డివిజన్ భా .రా.స పార్టీ సీనియర్ నాయకులు కేపీ వెంజటేష్ గౌడ్, బస్వారాజు,శేకర్ రావు ,న్యూ లాల్ బహదూర్ నగర్ వెల్ఫర్ కమిటీ అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ గుప్త, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి బాలస్వామి గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్సిరామ్, వైస్ ప్రెసిడెంట్ మహేష్,అనిల్, ఉమా శంకర్, జాయింట్ సెక్రెటరీ పవన్, దుబాయ్ వెంకటేష్, కాలనీ పెద్దలు అడ్వైసర్స్ కట్టయ్య, జగన్ గౌడ్, జి.ప్రకాష్, కాలనీ ఆక్టివ్ పర్సన్స్ చంద్రశేర్ రెడ్డి, నరేంద్ర సింగ్, సీనియర్ నాయకులు , సాయి, మహిళా నాయకురాలు జ్యోతి, జ్యోతి ప్రభ, కవిత, లక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ
వనపర్తి :ప్రజా గొంతుక.......



బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కాపు మాధవరెడ్డి అధ్యక్షతన హర్ ఘర్ తీరంగా సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ జాతీయ పార్టీ సూచన మేరకు 1.ఆగస్టు 10,11 తేదీలలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాలు చుట్టూ పరిశుభ్రత కార్యక్రమం అమరవీరుల స్మారక చిహ్నాల వద్ద ప పుష్పాంజలి ఘటించాలని 11-13 తేదీలలో ప్రతి మండలం, మున్సిపాలిటీలలో అసెంబ్లీ స్థాయి తిరంగా యాత్ర యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వాణ ఆగస్టు 12 జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీ 13 నుండి 15 వరకు ప్రతి కార్యకర్త ప్రతి ఇల్లు భవనం సందర్శిన, అత్యధిక సంఖ్యలో పిల్లలు పాల్గొని జాతీయ సమైక్య భావన పెంపొందించేలా ఆగస్టు 13 తిరంగా ఉత్సవం ప్రతి జిల్లా కేంద్రంలో ప్రముఖ ప్రదేశంలో ప్రముఖులను ఒకచోట చేర్చి సామూహికంగా జాతీయ గీతాలాపన ఆగస్టు 14న విభజన గాయాల స్మారక దినం సందర్భంగా జిల్లా కేంద్రంలో హాల్ మీటింగ్ నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యాయాన్ని స్మరించుకోవాలి ఆగస్టు 15న ప్రతి మండలంలో ప్రతి బూతులో జరిగే జెండా వందన కార్యక్రమంలో ప్రతి బిజెపి కార్యకర్త తప్పక పాల్గొనాలని ఆజాదిక అమృత మహోత్సవాలు జరుగుతున్న శుభ సందర్భం వేల ప్రతి బూత్ స్థాయి కార్యకర్త పాల్గొని హర్ ఘర్ తీరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బీ శ్రీశైలం ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి సుమిత్రమ్మ ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి కోశాధికారి బాసెట్టి శ్రీను యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు రాసమోని సాయిరాం అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కార్యదర్శి రామ్మోహన్ ముప్పూరి చెన్నయ్య మోర్చాల అధ్యక్షులు దాబా శ్రీనివాస్ రెడ్డి రవి నాయక్ గంధం ప్రవీణ్ కుమార్ రాజశేఖర్ గౌడ్ ఎండి ఖలీల్ మండలాల అధ్యక్షులు బస్సు రాము సంద వెంకటేష్ విష్ణువర్ధన్ నారాయణ ఆంజనేయులు తిరుపతి రెడ్డి విజయసాగర్ ఎద్దుల రాజు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# భూంపురంఉన్నతపాఠశాలకు డ్రమ్స్ వితరణ.

ప్రధానోపాధ్యాయులు వకుల మాలిక.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.



జోగులాంబగద్వాలజిల్లా ఐజమండలంజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భూంపురంనందుభూంపురం గ్రామవాస్తవ్యులు కె. రమేష్ పాఠశాలకు రూ 6800/- ల విలువ గల డ్రమ్స్సామాగ్రిని అందించి,తమధాతృత్వాన్ని చాటుకున్నారు. ధాతకె.రమేష్,నిపాఠశాలప్రధానోపాధ్యాయులు వకులమాలిక,దుశ్శాలువమరియుపూలమాలతో విద్యార్థుల కరతాళ ధ్వనులమధ్య ఘనంగా సన్మానించడం జరిగింది.ఈసందర్భంగాధాత,రమేష్,మాట్లాడుతూవిద్యార్థులకు పాఠశాల ప్రార్థన, ర్యాలీ, డ్రిల్ క్రమశిక్షణ పరమైన విషయంలోఈడ్రమ్స్,నుఉపయోగించాలనిపాఠశాలఉపాధ్యాయబృందాన్ని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు వకుళ మాలిక, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు ఎం.భీమేశ్ రెడ్డి, రఫీ, ఉమాదేవి, కె. రాజగోపాల్ రెడ్డి, భాస్కర్, వితరణ దాత మిత్రుడు తిరుమలేష్ మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నడుము లోతు నీళ్లలో పాలిటెక్నిక్ కళాశాల బేస్మెంట్.

అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్
వనపర్తి: ప్రజా గొంతుక



ప్రమాదంలో వనపర్తి రాజప్రసాదం. నడుము లోతు నీళ్లలో పాలిటెక్నిక్ కళాశాల బేస్మెంట్. రాజ భవన్ పై నీలి నీడలు. రాష్ట్రానికి వన్నెతెచ్చిన పాలిటెక్నిక్ కళాశాల భవనం ప్రమాదంలోకి. రోడ్డు ఎత్తుగా వేయడం వలన వర్షపు నీరు నేల మాలిగలోకి, బేస్మెంట్ దగ్గర లోపలికి పోవడంతో కుంగిపోయే అవకాశం. చారిత్రాత్మక భవనం కూలిపోయే ప్రమాదం. విషయం తెలిసి హుటాహుటిన అక్కడికి వెళ్లిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పరిశీలించి మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాల కాలంగా రాజభవనాన్ని రక్షించాలని ఐక్యవేదిక పోరాటం చేసి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ గారికి వినతిపత్రం ఇచ్చి వారి ద్వారా ఆర్థిక శాఖకు ఎస్టిమేట్ పంపించడం జరిగింది. దానితో మాజీ మంత్రి 22 కోట్లు మంజూరు చేయించారు. అప్పుడు టెండర్లు వేశారు. ప్రభుత్వం మారాక అవిరద్దు చేస్తూ కొత్త జీవో. బై నెంబర్ తో కొత్త జీవో తెచ్చానని ఎమ్మెల్యే మెగా రెడ్డి కూడా త్వరలో పనులు స్టార్ట్ చేస్తామని చెప్పారు కానీ ఇంతవరకు చేయకపోవడంతో రాజభవనము ప్రమాదంలో పడింది. కనుక వెంటనే పనులు మొదలుపెట్టి రాజ భవనాన్ని కాపాడి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు కల్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెండవ ర్యాంకు తెచ్చుకున్న పాలిటెక్నిక్ కళాశాల ఈరోజు దినస్థితిలో ఉండి హాస్టల్లు లేక విద్యార్థులు వెనుతిరుగుతున్నా పట్టించుకోని నాధుడు లేక అల్లాడుతుంది. ఈ పరిస్థితికి కారణం పాలకులు అధికారులు అని ప్రజలు ఘంటాపదంగా చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, శివకుమార్, రమేష్, బాలు, గౌనికాడి యాదయ్య, , పాల్గొన్నారు వీటితోపాటు కళాశాల స్టాప్ కూడా పరిశీలించడం జరిగింది.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల కు వైద్య పరీక్షలు....




ప్రజా గొంతుకు న్యూస్ ప్రతినిధి / చర్ల మండలం

చర్ల మండలం సత్య నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పెద్ద మిడిసిలేరు గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల లో వైద్యాధికారి డాక్టర్ దివ్య నయన గారి ఆధ్వర్యం లో 162 మంది విద్యార్థిని లకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఒక్కరి కి జ్వరం రక్త పరీక్ష చేసి చికిత్స చేయడం జరిగినది.మలేరియా లేదు..38 మంది విద్యార్థినిలకు చర్మ సమస్యలు, జలుబులకు మందులు ఇవ్వడం జరిగినది.కాచి చల్లార్చిన నీటిని త్రాగ వలెను. కిటికీలకు దోమలు రాకుండా జాలీలు అమర్చాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ బాబురావు,హెల్త్ అసిస్టెంట్ లు సుబ్బారావు,వీరమ్మ, ఆశా కార్యకర్త కుమారి,పి ఇ టి రాధ, హాస్టల్ ఏ.ఎన్.ఎం మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట సక్సెస్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో



చేనేత కళాకారులకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం సూర్యాపేట ఇంపాక్ట్ సక్సెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పున్న వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోశం శివ,సభ్యులు యోగ శిక్షకులు గూడూరు నాగేశ్వర్ రావు లు పాల్గొని జిల్లా చేనేత సహకార సంఘ భవనంలో చేనేత కళాకారులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా చేనేత సహకార సంఘం అధ్యక్షులు కడారి భిక్షం ,గౌరవ అతిథిగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు అప్పం శ్రీనివాస్, పొన్నం వెంకన్న, ప్రధాన కార్యదర్శి దూలం నగేష్,నరసింహారావు, యలగందుల నాగేశ్వర్ రావు, కౌన్సిలర్లు గండూరి రమేష్,చలమల్ల నరసింహ,చేనేత కళాకారులు పాల్గొన్నారు. క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ పున్న వెంకన్న మాట్లాడుతూ మనిషికి ప్రాథమిక అవసరాలైనవి కూడు గూడు గుడ్డ కాబట్టి అన్నం పండించే కిసాన్ కు, దేశ రక్షణలో జవాన్ కు, మాన రక్షణలో నేతన్న కు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ ఉన్నత స్థానం వుంటుంది. అటువంటి ఉన్నత వృతిలోని చేనేత కళాకారులను సన్మానించి గౌరవించడం ఆనందంగా ఉందనీ, చేనేత రంగంలోని సృజనాత్మక కలిగిన కళాకారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి గౌరవిస్తున్నాయి అని,ప్రతి ఒక్కరూ శ్రమకి సృజనాత్మకతను జోడించడం ద్వారా అద్భుతాలు సృష్టించి జీవితంలో ఉన్నత స్థితికి చేరాలని తెలిపారు.

# నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను శుభ్రపరిచిన కోరుట్ల మున్సిపల్ సిబ్బంది

ప్రజాగొంతుక ప్రతినిధి, కోరుట్ల




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమములో భాగంగా బుధవారం రోజున కోరుట్ల మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని వరదనీటి కాలువలు శుభ్రం చేశారు. మట్టి కాలువలు తవ్వి నిలచివున్న నీటిని మళ్లించారు. రోడ్డు ప్రక్కన నిరు నిలువకుండ గుంతలను మట్టితో పూడ్చి,వాటర్ ట్యాంకులు మరియు చేతి పంపుల వద్ద నిలచివున్న నీటిని దగ్గరలోని మురికి కాలువలోకి మళ్లించారు.ప్రభుత్వ సంస్థలు మరియు కూరగాయల మార్కెట్ ఏరియా పరిసరాలను శుభ్రపరిచి పట్టణ ప్రజలకు పలు చూసాను చేశారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ ,వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, అర్ . పి లు, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...

మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను దఫాలవారీగా నెరవేర్చిందని నేడు జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయము నందు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి మడపతిప్పని ప్రభుత్వం అని ఆరు గ్యారంటీల హామీలో భాగంగా నేడు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం చేయడం చాలా గర్వకారణం అని ఆనాడు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ మాట నెరవేర్చుకున్నారని, పొన్నం ప్రభాకర్ కూడా తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారని నేడు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం చేయడం ఎంతో సంతోషంగా ఉందని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న అన్నారు.. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం శాసనసభ సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్,మండల రెవెన్యూ అధికారి గట్ల రమేష్ బాబు, వీరితోపాటు జమ్మికుంట కౌన్సిలర్లు మరియు లబ్ధిదారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



ఆత్మకూరు మండల పరిధిలో తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం 3వ రోజు పచ్చదనం -స్వచ్ఛదనం కార్యక్రమంపై ప్రజలకు సంపూర్ణ అవగాహనా ఉండాలానీ అలాగే పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించుకోవాలని త్రాగునీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు గ్రామంలో ర్యాలీ ద్వారా ప్రజలలో అవగాహన కలిపించారు. నీటి నీల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేసి బ్లీచింగ్ పౌడర్ చల్లించాడం చేయడము చేసారు. గ్రామంలో పర్యటించి తమ ఇంటిచుట్టు పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలనీ కార్యదర్శి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగపూరి శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారినీ సిహెచ్ మనీషా,ఉపాధి హామీ ఏఫ్ఏ నోముల రవిందర్ రెడ్డి,మహిళ సంఘం అధ్యక్షురాలు దాచ శ్రీలత, విబీకే నోముల సరిత, ఆశాకార్యకర్త రాచమల్ల రజీత,తాజా మాజీ ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్, తాజా మాజీ వార్డు మెంబర్ బట్టు గంగమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, కోల మల్లయ్య గౌడ్, బట్టు బిక్షపతి, గ్రామస్తులు గొడ్డటి ఎల్లయ్య,బొంత మల్లయ్య, బట్టు యాదయ్య,శ్యామల సోమమ్మ,కోస్న లక్ష్మమ్మ,కోల భాగ్యమ్మ, కోస్న పార్వతమ్మ తదితరులు పాలొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవయవ దాన 179 వ అవగాహన కార్యక్రమం




ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణములోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున అమ్మ నేత్ర అవయవ దాన ప్రోత్సాహకుల సంస్థ ఆధ్వర్యంలో 179 వ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గంజి ఈశ్వర లింగం వ్యవస్థాపక అధ్యక్షులు మరియు పసుపులేటి రమాదేవి సమన్వయకర్త బి వి కె కిషోర్ వైస్ ప్రెసిడెంట్ నేత్ర అవయవ శరీర దానము యొక్క ప్రాముఖ్యతను వివరించారు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వి ముత్యం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా అవయవ దానము కోసం ముందుకు రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సిహెచ్ విశ్వనాథం మరియు కళాశాల బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో శ్రీ గణేష్ ఫామ్ ఎక్విప్మెంట్స్ వారి

మల్టీ క్రాప్ ట్రాక్ హార్వెస్టర్ షోరూమ్ ప్రారంభం
మల్టీ క్రాప్ ట్రాక్ హార్వెస్టర్ రైతులకు ఎంతో ఉపయోగకరం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా రైతులకు మల్టీ క్రాప్ ట్రాక్ హార్వెస్టర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డెల్టా అగ్రిమెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సైఫుద్దీన్ పిట్టర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విజయవాడ సర్వీస్ రోడ్డుపై శ్రీ గణేష్ ఫాం ఎక్విప్మెంట్స్ అగ్రి మేక్ ఇండియా వారి మల్టీ క్రాప్ ట్రాక్ హార్వెస్టర్ షోరూమ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అత్యాధునికత మెయింటెనెన్స్, మంచి మైలేజ్ తో దృఢమైన చాసిస్ తో మల్టీ క్రాప్ హార్వెస్టర్ ను రైతులకు అందుబాటులో తేవడం జరిగిందన్నారు. సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డెల్టా డీలర్స్ కిసాన్ ట్రాక్టర్స్ భువనగిరి ఎల్లయ్య, చిలుకూరి బాలాజీ ఆగ్రో ఇండస్ట్రీస్ మహబూబ్నగర్ యుగంధర్ రెడ్డి, శ్రీను, అయ్యప్ప ఎంటర్ప్రైజెస్ నిజామాబాద్ రేగొండ శ్రీనివాస్, బాబా, డెల్టా కంపెనీ ఏరియా మేనేజర్ జయరాజు, సూర్యాపేట షోరూం నిర్వాహకులు పోల్లా నరసింహారావు, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్.ఎం.పి, పిఎంపి ల సంక్షేమం కోసం కృషి:

మాజీ మంత్రి ఆర్డీఆర్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



తెలంగాణ ఆర్.ఎం.పి, పిఎంపి సంక్షేమం సంఘం అభివృద్ధికి సహకరిస్తామని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల 13న సూర్యాపేట జిల్లా ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా 12వ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యము అందించాలని ఆర్.ఎం.పి, పి.ఎం.పి లను కోరారు. తెలంగాణ ప్రభుత్వం వైద్యుల సేవలను గుర్తిస్తుందని పేర్కొన్నారు. కరపత్ర ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యక్షుడు ఎస్ కే రామతుల్లా, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్ ,కోశాధికారి జెర్రీపోతుల లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ డాంగే ఆర్గనైజింగ్ సెక్రటరీ కూకటి రాజబాబు రెడ్డి, నాగరాజు, కుమ్మరి వెంకన్న తదితరులు ఉన్నారు

## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి వెంకటాపురం



స్వచ్ఛదనం పచ్చదనం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఈ రోజు ఉప్పెడు గొల్లగూడెం ఎం పి యు పి ఎస్ స్కూల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల చేత వ్యాసరచన పోటీలు పెట్టి బహుమతులు అందజేశారు మరియు సెక్రటరీ కూడా స్వచ్ఛతనం పచ్చదనం గురించి పిల్లకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చెట్ల యొక్క గొప్పదనాన్ని మరియు పరిశుభ్రంగా ఉంటే వచ్చే ఆరోగ్యం గురించి పిల్లలకు చాలా బాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు తోటి ఉపాధ్యాయులు మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ వివరించారు వారికి ఒకటి రెండు మూడు బహుమతులు కూడా అందజేశారు

## బదిలీ టీచర్లకువీడ్కోలు....

### నూతనంగా వచ్చిన టీచర్లకు ఆహ్వానం



పెద్దపులి నాగారం గ్రామంలో పూర్వ విద్యార్థుల వీడ్కోలు సమావేశం
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 7 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న పదోన్నత మరియు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు తెలియజేశారు. మధుసూదన్ రెడ్డి, సునీత,వెంకటేష్,ఉపాధ్యాయులకు వీడ్కోలు...వెంకటేశం,మాలిక్,మాలతి, ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ బుధవారం ఉదయం 11 గంటల సమయంలో పాఠశాల ఆవరణలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థులు అందరూ పాల్గొన్నారు అమ్మ దర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అమీర్పేట స్రవంతి మాట్లాడుతూ..... బదిలీపై వెళ్తున్న టీచర్లకు వీడ్కోలు తెలియజేశారు అలాగే నూతనంగా వచ్చినటువంటి టీచర్లకు స్వాగతం పలుకుతూ.... మరియు విద్యార్థిని విద్యార్థులకు పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు....ఈ యొక్క కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

ఇట్లు
మీ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్

## షాద్ నగర్ సీఐ.ని రాంరెడ్డి అట్రాసిటీ కేసును నమోదు చేయాలి..

బట్టు రామచంద్రయ్య యాదాద్రి భువనగిరి ఆగస్టు 7 ప్రజా గొంతుక.ప్రతినిధి



బుధవారం.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక రహదారి బంగ్లాలో దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య , సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూరంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో దళిత మహిళ సునీత అనే వ్యక్తి పై దొంగతనం చేసిందని నెపంతో అర్ధరాత్రి అని చూడకుండా దళిత మహిళను పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలకు గురిచేసిన షాద్ నగర్ డిఐ రాంరెడ్డిని అతనితో పాటు కొట్టినవారందరిని వెంటనే డిస్మిస్ చేయాలని, డ్యూటీ లో ఉండి డిఐ కి సహకరించిన అధికారులను కూడా సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ లో చేతులు కాళ్లు కట్టేసి కొట్టి వారిని శిక్షించడం అన్యాయమని ఏదైనా తప్పు చేస్తే కేసు పెట్టి శిక్షించాలి గాని థర్డ్ డిగ్రీ ఉపయోగించడం ఏంటి అని మండిపడ్డాడు అసలు థర్డ్ డిగ్రీ ఎవరిపై ఉపయోగించాలో తెలియకుండా ఉండటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఐ రాంరెడ్డి పై అట్రాసిటీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని డిస్మిస్ చేయాలని చేయాలని కోరారుఈకార్యక్రమంలో...%ణదీవీజ% మెంబర్ బర్రె సుదర్శన్ %ూవీజ% రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, కాంగ్రెస్ పార్టీ %ూాఎ% సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ %వీ==ూా% రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ %ఖఖూూ% జిల్లా కార్యదర్శి ఆనంపట్ల కృష్ణ సిర్పంగా సుభాష్ %మీూఖీ% జిల్లా అధ్యక్షులు కొల్లూరి హరీష్ లు పాల్గొన్నారు....

## అర్హులకు దక్కని ములుగు మెడికల్ కాలేజీ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు.

అర్హులు కాకుండా , అనార్హులకు చోటు.




ములుగు ఆగస్టు 7: (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి): ములుగు లో నూతనంగా ఏర్పడిన ములుగు మెడికల్ కాలేజ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగాలలో, అవక,తవకలు జరిగినట్లు తెలుస్తున్నది. నోటిఫికేషన్ లో ఇచ్చిన అర్హత అనుభవాలను బట్టి ఇవ్వలేదు. పైరవీలు వారి, వారి కుటుంబ సభ్యులకు ఇచ్చినట్టే బహిర్గతం అవుతుంది. ఎందుకనగా 8 డాటా ఎంట్రీ పోస్టుల్లో నోటిఫికేషన్ ఇచ్చింది ఒక ఎత్తు, కొందరికే ఎగ్జామ్స్ పెట్టడం మరొక ఎత్తు, ఎగ్జామ్స్ పూర్తయిన తర్వాత కూడా ఏ వర్గాన్ని కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసి, ఓహెచ్, ఈ డబ్ల్యూ ఎస్, ఏ వర్గానికి ఎంత మెరిట్ వచ్చిందో కూడా నోటీస్ బోర్డ్ లో పెట్టలేదు. అభ్యర్థులకు మెరిట్ గాని, ఆర్ ఓ ఆర్ విధానం (రోస్టర్ విధానం) ఎలా తెలుస్తుంది?. మీకు అభ్యంతరాలు ఎలా తెలుస్తాయి మిగతా పోస్టులకు అనగా థియేటర్ అసిస్టెంట్ పోస్టుకు ఒకటిన్నర సంవత్సరాలు చదివి ఉండాలి. ఇప్పుడు ఎంపిక చేసిన పోస్టుల్లో ఎవరైనా ఉన్నారా?. లేనిచో అవి ఎలా భర్తీ చేశారో అభ్యర్థులు వాపోతున్నారు. కొందరైతే అప్లికేషన్ ఇచ్చిన తర్వాత రీసెంట్గా ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు తెచ్చి అప్లై చేసిన తర్వాత సర్టిఫికెట్లు తెచ్చి పెట్టినారు. వారికి ఏమైనా థియేటర్లో అనుభవం ఉందా?. ఇట్టి విషయాన్ని పత్రిక లలో వచ్చిన కథనం ప్రకారం గత కలెక్టర్ గారు ప్రభుత్వానికి భూమి కోల్పోయిన, భూ నిర్వాసిత బాధితులకు, జెండా వందనం రోజున విద్యుత్ శాఖకు ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి, ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులకు కూడా ఉపాధి అవకాశం కల్పిస్తామని అన్నారు. హాస్పటల్లో పనిచేస్తున్న ఒక జూనియర్ అసిస్టెంట్ తమ్మునికి పోస్టు కట్టబెట్టారని పైరవీలతో నడిచాయని, వారి సొంత బంధువులకే ఇచ్చారని వారు ఇంతక ముందు పత్రిక ప్రకటన చేసిన కూడా వారిని ఎవరిని పట్టించుకోలేదు. ఈ విషయం ఆ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కాపాడుట కోసమే 3వ తారీకు ఈ ఫిర్యాదులని దాటే వేసినారు. డిటెక్షన్ హాల్ అటెండెంట్ పోస్టుల్లో కూడా కూతురికే కట్టబెట్టినారు. ఆ పోస్టుకు కావలసిన అనా టామీలో ఒక సంవత్సరం అనుభవం ఉండాలని సూచించినారు. వీరికి ఆ పోస్టుకు తగిన అర్హతలు ఉన్నాయా?. మెడికల్ కాలేజీ 32 పోస్టులన్నింటికీ ఎగ్జామ్స్ ఎందుకు కండక్ట్ చేయలేదు. ఒకదానికే ఎగ్జామ్ పెట్టి, మిగతా పోస్టులకు ఎగ్జామ్ పెట్టేసరికి అభ్యర్థులు ఆపుతున్నారు. మీరు తీసిన సెలక్షన్ ఆధారంగానే కలెక్టర్ ఆఫీసులో, హాస్పిటల్లో నోటీసు బోర్డులో పెట్టినారు. ఒక దినపత్రికలో వచ్చిన ఆధారంగానే మీరు అభ్యంతరాలు తెలియ పరచాలని, ప్రెస్ నోట్ ఇచ్చినారు. ఫైనల్ లిస్టు ప్రకటించిన తర్వాత ఇంకేమీ అభ్యంతరాలు ఉంటాయి? కాబట్టే అర్హులైన అభ్యర్థులను మభ్యపెట్టడానికే అభ్యంతరాలు, రాసి ఇవ్వమన్నారు కానీ, వీళ్ళనే పెట్టమని ఏమైనా జీవో ఉన్నయా?. లేదా రాతపూర్వకంగా కన్సిడార్ ఆర్డర్స్ కానీ ఉన్నాయా? ఉంటే నోటీస్ బోర్డ్ పైన పెట్టగలరు. ఇలాంటివి ఏమీ లెక్క చేయకుండా వారి ఇష్టానుసారంగానే ఇష్టం వచ్చిన వారికే ఉద్యోగాలు కల్పించారని అభ్యర్థులు వాపోతున్నారు. కావున పై అంశాలను వివిధ దినపత్రికల్లో వచ్చిన వార్త కథనాలను బట్టి, దీనిపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని,ఎవరైనా దోషులుగా తేలితే కఠినంగా శిక్షించాలని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా శక్తి కార్యక్రమం గ్రౌండింగ్ వేగవంతం చేయాలి...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గుంతక పెద్దపల్లి ప్రతినిధి :






మహిళా శక్తి కార్యక్రమం క్రింద రూపొందించిన 12 రకాల మాడ్యుల్స్ యూనిట్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శక్తి కార్యక్రమం అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమం క్రింద పాడి పశువుల, కోళ్ళ ఫారం, ఆహార శుద్ధి కేంద్రాలు, మైక్రో ఎంటర్ప్రైజెస్ మొదలైన 12 రకాల మాడ్యుల్స్ లో రూపొందించిన వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. మన పెద్దపల్లి జిల్లాలోని మహిళా సంఘాలు మొత్తం ఏ గ్రేడింగ్ లో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏపిఎం లు రెగ్యులర్ గా మండల సమాఖ్య సమావేశాలు నిర్వహించే మహిళా సంఘాల పనితీరు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలకు అందించే స్వశక్తి రుణాల మొత్తం 15 నుంచి 20 లక్షలు ఉండాలని, అప్పుడే మహిళలు వ్యాపార యూనిట్లు ప్రారంభించేందుకు ఉపయోగపడతాయని, క్వాంటం ఆఫ్ రుణాల పంపిణీ పెంచాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. స్వశక్తి మహిళా సంఘాల మొండి బకాయిల వసూలు పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రస్తుతం మన జిల్లాలో 1.9 శాతం మహిళా సంఘాల రుణాల ఎన్.పి.ఏ ఉందని, దీనిని 1 శాతానికి తగ్గించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించి రుణాలు చెల్లించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రెండు మూడు నెలల్లో పీఎం స్వానిధి రుణాల రికవరీ 90% మేర పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారుజిల్లా వ్యాప్తంగా ఒకేసారి మహిళా శక్తి కార్యక్రమం అమలు చేయడం కంటే ముందుగా ఒక పైలట్ మండలాన్ని ఎంపిక చేసుకొని, అందులో నిర్దేశిత వ్యాపార యూనిట్ల ఏర్పాటు చేయాలని, ఇందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన మండలాల్లో మహిళా శక్తి కార్యక్రమాన్ని మరింత మెరుగ్గా అమలు చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన పెట్టుబడిని సంబంధిత మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా రుణాలు అందజేయాలని కలెక్టర్ లీడ్ బ్యాంకు మేనేజర్ ను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రవీందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, అదనపు డిఆర్డిఓ, ఏపిఎం లు, మెప్మా సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లి పాల వారోత్సవాలు.



ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఆగస్టు 07:-

చిన్నంబావి మండలం బేక్కెం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం లో టీచర్స్ జయమ్మ, పుష్పవతి, ఆధ్వర్యం లో తల్లి పాల వారోత్సవాల ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రత్యేక అధికారి రాఘవేంద్ర, పంచాయితీ కార్యదర్శి గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు తల్లి పాలు బిడ్డకు పోషక ఆహారం ఇవ్వడమే కాకుండా పిల్లలను తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా భద్రత నిస్తుందని మొదటి టీకాగా పని చేస్తాయి. తల్లి పాలు కాన్పు తర్వాతే మొదటి రెండు మూడు రోజుల్లో వచ్చే ముర్రి పాలు చాలా ముఖ్యమైనవి ఇందులో ఉండే పోషకాలు బిడ్డ రోగ నిరోధక శక్తి ని పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. తల్లి పాలల్లో విటమిన్ ఏ అధిక శాతంలో ఉండడం వల్ల శిశువు కళ్లు ప్రశాంతంగా ఉంటాయని, ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే తాగించాలని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధిక, ఆశ వర్కర్లు పుష్పావతి,గౌరమ్మ,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కంపెనీలు గ్రామాలకు తరలి రండి.

కార్పోరేట్ కంపెనీలను కోరిన రాష్ట్ర మంత్రి వర్యులుసీతక్క.
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు ఆగస్టు 7: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కార్పొరేట్ కంపెనీలు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. చివరి వరుసలో వున్న వారి అభివృద్ధి కోసం, సామాజిక బాధ్యతగా కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఒక్కో కార్పొరేట్ కంపెనీ..ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పరచాలని సూచించారు. హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో మంత్రి సీతక్క, సేర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్, ములుగు కలెక్టర్ దివాకర్ లతో ఐటీ దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, క్వాల్కమ్, బోష్, గ్రాన్యుల్స్ ఇండియా, టీసీఎస్, ఉషా, నిర్మాన్ తదితర కంపెనీల ప్రతినిధులు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మనతో పాటు చుట్టూ ఉన్న వాళ్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో కార్పొరేట్ కంపెనీలు పని చేస్తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకొని స్థానిక సమస్యలను పరిష్కరించ డంతో పాటు, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా స్కిల్ డెవలప్మెంట్ కార్య క్రమాలను నిర్వహించా లన్నారు. ఆదిలాబాద్, ములుగు వంటి ప్రాంతాల్లో ఇప్పటికే కార్పొరేట్ కంపెనీలు కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని మార్పు చేసి చూపించాయని మంత్రి గుర్తు చేశారు. విద్య, వైద్యం,ఉపాధి, పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో చేయూతనిచ్చేలా కంపెనీలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సహాయం చేస్తే గుండెల్లో పెట్టి చూసుకుంటారని పేర్కొన్నారు. ప్రజాసేవలో సంతృప్తి పొందిన వారే అసలైన శ్రీమంతులని తెలిపారు. ములుగు జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను, అవసరాలను, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ దివాకర్ వివరించారు. మంత్రి పిలుపుమేరకు ములుగు వంటి నియోజక వర్గాల్లో సిఎస్ఆర్ నిధులను వెచ్చి%శీ%చేందుకు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకు నేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఆయా కంపెనీలను మంత్రి సీతక్కఅభినందించారు.

## తెలంగాణ ముదిరాజ్ సమాజ్ పోస్టర్ ఆవిష్కరణ..

ప్రజా గొంతుక హైదరాబాద్



పటాన్ చెరువు , చిట్కూల్ గ్రామం లోని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గారి చేతుల మీదుగా తెలంగాణ లో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ ముదిరాజ్ సమాజ్ సంఘం యొక్క పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ , మా నుండి ముదిరాజ్ జాతికి పూర్తి మద్దతు ఉంటుంది అని, మన సామాజిక వర్గానికి ఏ సమస్య వచ్చిన పోరాటం చేయాలని మేము అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భం గా తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ లో ముదిరాజ్ లు రాజకీయం గా ,ఆర్థికం గా ,సామాజికం గా వెనక బడ్డారు ,ముదిరాజ్ సమాజం మీద పార్టీ లు నిర్లక్ష్యదొరని తో వ్యవహరిస్తున్నాయని ముదిరాజ్ ల ప్రధాన డిమాండ్ అయిన బీసీ డి నుండి బీసీ ఏ కి మార్చడానికి ఎన్ని ప్రభుత్వాలు మారిన ముదిరాజ్ ల పట్ల పక్షపాతం చూపిస్తునాయని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గా నీలం మధు ముదిరాజ్ గారు ముదిరాజ్ ల యొక్క అభివృద్ధికి ,ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి, నిత్యం పోరాటం చేస్తానని,మన సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా అని ముదిరాజ్ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్ తో పాటు, సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ , రాజు ముదిరాజ్,సంతోష్ ముదిరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఉచిత శిక్షణ ద్వారా “స్వయం సమృద్ధి సాధించాలి”

-మహిళలకు ఉచిత మగ్గం వర్క్స్ మరియు టైలరింగ్ శిక్షణ ప్రారంభోత్సవం ముఖ్య అతిథులుగా

-ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ

-ప్రతిభ సంస్థ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్



వరంగల్, ఆగస్టు 07 (ప్రజా గొంతుక):
నర్సంపేట పట్టణం లో ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో “ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ” సహకారంతో మహిళలకు ఉచిత మగ్గం వర్క్స్ మరియు టైలరింగ్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఎఫ్.ఎం.ఎం. సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మహిళలు ఉచిత మగ్గం శిక్షణ ద్వారా ఆర్థికంగా ఎదిగి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం సమృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు. ఏంతో ఖర్చు పెట్టి నేర్చుకొనే మగ్గం నైపుణ్య శిక్షణ ను సంస్థ ద్వారా ఉచితంగా అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మగ్గం వర్క్స్ ద్వారా వ్యాపారం చేసి లాభాలు గడించి కుటుంబ పోషణకు చేదోడుగా ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని కోరినారు.ప్రతిభ సంస్థ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. పట్టణాలకే పరిమితమైన మగ్గం వర్క్స్ శిక్షణ కార్యక్రమం మన గ్రామాలకే మన ఇంటి గడప వరకు వచ్చినందులకు చక్కగా నేర్చుకొని ఆర్థిక పరిపుష్టి, స్వయంసమృద్ధి సాధించాలని మహిళలను కోరినారు.ఎఫ్ఎంఎం సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ.. మహిళల సమస్యల సాధనకు, వారికి నైపుణ్య శిక్షణలు ఇప్పిస్తూ.. మహిళల అభివృద్ధికి సంస్థ కృషి చేస్తుందని తెలియజేశారు. సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బత్తుల కరుణ మాట్లాడుతూ.. మహిళలు ఈ ఉచిత నైపుణ్య శిక్షణలు నేర్చుకొని మీరు ఉపాధి పొందుతూ.. మరింత మంది మహిళలకు ఉపాధి అవకాశాలు ఇప్పించే స్థాయికి ఎదగాలని కోరినారు.అనంతరం మహిళలకు ఉచితంగా మగ్గం శిక్షణకు సంబంధించిన మెటీరియల్ సంస్థ డైరెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరమ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగేల్లి సారంగం గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, మగ్గం ట్రైనర్ నాడెం లక్ష్మి, స్వచ్ఛంధ సంస్థ వాలంటీర్ మొగిలిచర్ల రాము సేవక్, ఎఫ్.ఎం.ఎం. సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ అజయ్ కుమార్, సంస్థ సిబ్బంది రవి మరియు శిక్షణ కొరకు వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ధనం - పచ్చదనం లో పాల్గొన్న తాహసిల్దార్. ఎండీ ఇక్బాల్.

ప్రజా గొంతుక న్యూస్/ చిన్నంబావి ప్రతినిధి ప్రతినిధి/ఆగస్టు 07:-

చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామం లో స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసిల్దార్ ఎండీ ఇక్బాల్,గ్రామం లోని పల్లె ప్రకృతి వనం లో మొక్కలు నాటారు.ఈ స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం లో తహసిల్దార్,తో పాటు పంచాయితీ కార్యదర్శి రమేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి యుగంధర్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి త్రాగు నీరు అందిస్తాం. వాటర్ ట్యాంక్

### శంకుస్థాపన పనులు చేసిన ఎమ్మెల్యే.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్





సుల్తానాబాద్ ప్రజల దాహార్తిని తీర్చే వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.తెలంగాణ ప్రభుత్వం పురపాలక సంఘం, పట్టణాభివృద్ధి శాఖ ద్వారా అమృత్ 2.%ా% ప్యాకేజీ -1 పథకంలో భాగంగా బుధవారం రోజున సుల్తానాబాద్ పురపాలక సంఘము ఆవరణలోని 8వ వార్డు మార్కండేయ కాలనీ లో ద్వారా రూ.18.40 కోట్ల నిధులతో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వాటర్ ట్యాంక్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,9 కోట్ల రూపాయల టెండర్లు పూర్తిచేసుకుని సుల్తానాబాద్ పట్టణంలో అభివృద్ధి పరిచేందుకు రాబోవు రెండు మూడు సంవత్సరాల లోనే పూర్తి స్థాయిలో 100% సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు. సుల్తానాబాద్ ను అభివృద్ధి పరచడంలో ఏమాత్రం వెనుకకు పోయే ప్రసక్తే లేదని అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పదే పదే కలిసి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పరుస్తామని అన్నారు. నూతనంగా నిర్మాణం చేపడుతున్న ట్యాంక్ ద్వారా 25 కిలోమీటర్ల పైప్ లైన్ నిర్మాణం చేపట్టి నీరందిస్తామని అన్నారు. 17 వందల కనెక్షన్లు ఉన్నప్పటికీ మిషిన్ భగీరథ ద్వారా మీరు అందిస్తున్న పట్టణంలో మరిన్ని గృహాలకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పట్టణంలో ఇరుకు రోడ్లను పూర్తిగా తొలగించి రోడ్లను ఆధునికరీస్తున్నామని పేర్కొన్నారు .అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే మానేరు ప్రాంతం నుండి పైపులైన్ ద్వారా నీరు అందిస్తున్నప్పటికీ మరిన్ని ప్రాంతాలకు నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, పట్టణ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

## పోకిరి కి మహిళల దేహశుద్ధి.

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి

మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన పోకిరికి బుధ వారం మహిళలు దేహశుద్ధి చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో ఓ పోకిరి మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో పట్టుకొని చెట్టుకు కట్టేసి చెప్పులతో దేహశుద్ధి చేశారు.

ఇలాంటి వ్యక్తుల వల్ల రోడ్లపై మహిళలు తిరగలేకపోతు న్నారని, మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే తోలు తీస్తామని హెచ్చరించారు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోకిరిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రతి ఒక్క మహిళ అనుకోని సంఘటనలు ఎదురైతే ధైర్యంగా నిలిచి షి టీం,100 లకు ఫోన్ చేసి సమాచారం అందియాలని ఎస్సై లక్ష్మణ్ రావు తెలిపారు. పోకిరి కి దేహ శుద్ధి చేసిన మహిళ ధైర్యాన్ని ఎస్సై తో పాటు స్థానికులు, మహిళలు కొనియాడారు.

## బిషప్ తుమ్మబాల పాఠశాల విద్యార్థికి జిల్లా స్థాయి బహుమతి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో చేనేత రంగంలో స్థిరత్వం, ఆవిష్కరణ అనే అంశంపై బిషప్ తుమ్మబాల పాఠశాల పదవ తరగతి విద్యార్థిని కే.యశస్విని తృతీయ స్థానంలో విజేతగా గెలుపొందడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా చేతుల మీదుగా సర్టిఫికెట్ మొమెంటో అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం ఫాదర్ వై. బాల, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిని ఘనంగా సత్కరించడం జరిగింది